


4లో

## సుగంధ ద్రవ్యాల జాతీయ సెమినార్‌లో మల్వార్ రైతులు



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 16 నవంబర్ 2025 16 పేజీలు



# ఆజాద్ లొంగుబాటు!

**మూడురోజులుగా హైదరాబాద్‌లోనే గొప్యంగా ఉంచిన పోలీసులు**

**నేడో రేపా లొంగుబాటుపై క్లారిటీ.. అదే బాటలో మరికొందరు అగ్రనేతలు.. ఏరియా కమిటీ దళ కమిటి సభ్యులు**

అదే బాటలో మావోయిస్టు రాష్ట్ర కమిటి సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తున్న కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు టెక్నికల్ టీం ఇంచార్జీ రమేష్ లు లొంగిపోనున్నట్లు తెలిసింది.

ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త : మావో యిస్టు ఉద్యమం తెలంగాణాలో చివర దశకు చేరింది అని స్పష్టం అవుతుంది.తాజా పరిస్థితు లను బట్టి చూస్తే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శిగా భాద్యతలు నిర్వ హించిన యాపా నారాయణ ఆలియాస్ హరి భూషన్ కరోనా కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే. భర్త మృతితో ఉద్యమ బాట వీడిన శారదక్క లొంగిపాయి ప్రజా జీవనం గడుపుతుంది. హరిభూషన్ తర్వాత తెలంగాణా రాష్ట్ర ఇంచార్జిగా భాద్యతలు చేపట్టిన చంద్రన్న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ఉద్యమాన్ని వీడి ఇటీవల డిజిపి ఎదుట లొంగిపాయారు.

2లో




## నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు?

రేపటి క్యాబినెట్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆశలు

నెక్కొండ మున్సి పాలిటీ ఏర్పాటు పై ప్రభుత్వం పాజిటివ్ ఆలోచనలో ఉందా

ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఇచ్చిన మాట నిలబడేనా

పట్టణ అభివృద్ధి ప్రాధాన్యం పొందుతుందా, లేక రాజకీయ సమీకరణలకే ప్రాధాన్యం ఇస్తారా

నేటి ప్రశ్నలకు రేపటి క్యాబినెట్ సమావేశమే సమాధానం ఇవ్వనుంది..

2లో

నెక్కొండ, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యం లో రేపు జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో నెక్కొండ పట్టణ ప్రజల్లో మున్సి పాలిటీ ఏర్పాటుపై కొత్త ఆశలు మెదల య్యాయి. నెక్కొండను మున్సి పాలిటీగా మార్చాలన్న కోరిక ఏళ్లుగా పెండింగులో ఉండగా, ఈసారి సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చేనా అన్న ఉత్కంఠ నెలకొంది. నెక్కొండ రాష్ట్రంలో ఇప్పటికీ మున్సి పాలిటీ హోదా పొందని ఏకైక పట్టణంగా ఉండటమే ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల హామీ ఇచ్చినప్పటికీ, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాకపో వడంతో మున్సి పాలిటీ ఏర్పాటు నిలిచిపోయింది.

## స్వయం పాలన నినాదంతో తెల్లోళ్ల పైకి తొలి ఆదివాసీ బాణం బిర్స ముండా



16లో

కొత్తగూడ ప్రభాతవార్త : మండల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్ లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా బిర్స ముండా 150 వ జయంతి నిర్వహించారు. కార్యక్రమన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను తొలిసారి వ్యతిరేకించి స్వయంపాలన నినాదంతో భారతదేశంలోని ఆదివాసి ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రధాత బిర్స ముండా అన్నారు. బిర్స ముండా భారతీయ గిరిజన స్వాతంత్ర సమరయోధుడు మరియు జానపద నాయకుడు బిర్స 19వ శతాబ్దంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ముండా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు.నవంబర్ 15 1875 బెంగాల్ ప్రెసిడెంట్ లోని ఉలిహట్ (ప్రస్తుతం ఝూర్ఖండ్ రాష్ట్రం లో ఉంది) ముండా తెగకు చెందిన సుగుణ ముండకర్మి హాటు దంపతులకు బీర్సా జన్మించాడు. ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు.



## సర్దార్ వల్లభాయ్‌పటేల్ అడుగు జాడల్లో ప్రతీఒక్కరూ పయనించాలి..

***భారతదేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారు..***

***ఎన్నిభాషలు మాట్లాడిన ఎన్నిప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారు***

***జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా***

జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త : నవభారత నిర్మాణంకోసం నిరంతరం కృషిచేసిన మహావ్యక్తి సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతీఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వన్‌బాషా అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్క్ ఆవరణంలో కేంద్రయువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వశాఖ, మేరా యువభారత్ వరంగల్‌సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్రను జెండాఊపి ప్రారంభించారు.

2లో

# ఆజాద్ లొంగుబాటు!

### మూడురోజులుగా హైదరాబాద్ లోనే
### గోప్యంగా ఉంచిన పోలీసులు
### నేడో రేపో లొంగుబాటుపై క్లారిటీ
### అదే బాటలో మరికొందరు అగ్రనేతలు
### ఏరియా కమిటీ దళ కమిటి సభ్యులు

**ములుగు జిల్లా క్రైం బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త**

మావోయిస్టు ఉద్యమం తెలంగాణాలో చివర దశకు చేరింది అని స్పష్టం అవుతుంది.తాజా పరిస్థితులను బట్టి చూస్తే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి గా భాద్యతలు నిర్వహించిన యాపా నారాయణ ఆలియాస్ హరిభూషన్ కరోనా కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే.భర్త మృతితో ఉద్యమ బాట వీడిన శారదక్క లొంగిపొయి ప్రజా జీవనం గడుపుతుంది.హరిభూషన్ తర్వాత తెలంగాణా రాష్ట్ర ఇంచార్జిగా భాద్యతలు చేపట్టిన చంద్రన్న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ఉద్యమాన్ని వీడి ఇటీవల డిజిపి ఎదుట లొంగిపొయారు.అదే బాటలో మావోయిస్టు రాష్ట్ర కమిటి సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తున్న కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు టెక్నికల్ టీం ఇంచార్జీ రమేష్ లు లొంగిపొనున్నట్లు తెలిసింది.అజాద్ తోపాటు మరికొంత మంది ఏరియా కమిటి సభ్యులు దళ సభ్యులు కూడా ఆయనతోపాటు లొంగిపొవడానికి సిద్ధం అయినట్లు సమాచారం.ఇప్పటికే ఆజాద్ రమేష్ లు మధ్యవర్తుల ద్వారా పొలీసు ఉన్నతాధికారులను సంప్రదించి హైదరాబాద్ చేరినట్లు తెలిసింది.ప్రస్తుతం ఆజాద్ పొలీసుల సంరక్షణలో ఉన్నాట్లు సమాచారం.ఆజాద్ టీమ్ లోని మిగిలిన సభ్యులు కూడా వచ్చిన తర్వాత లోంగుబాటుపై పొలీసులు క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.సోమవారం ఈ విషయం పై స్పష్టత వస్తుంది.ఆజాద్ చంద్రన్న బండి ప్రకాష్ బాటలోనే మరో అగ్రనేత లొంగుబాటు సిద్ధం అవుతున్నట్లు సమాచారం ఇప్పటికే ఆ దిశగా ఇంటిలిజెన్సీ వర్గాలు సంప్రదింపులు జరుతున్నట్లు తెలుస్తుంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టు నేతలు లొంగిపొవాలని పిలునిచ్చిన విషయం తెలిసింది.చత్తీస్‌గఢ్ లో



ఆపరేషన్ కాగార్ తో ఉద్యమం అంతిమ దశకు చేరుకుంటున్న సమయంలో ఆ ప్రభావంతో రాష్ట్రంలో మావోయిస్టు లొంగుబాట్లు సంచలనం కలిగిస్తున్నాయి. తెలంగాణా కమిటిలో ఇప్పటికే 60 మంది సభ్యులు ఉండగా వీరిలో సగం మంది వరకు లొంగుబాటు సిద్ధం అయినట్లు తెలిసింది.చీవీరందరూ రాజధానికి చేరుకున్న తర్వాత లొంగుబాటుపై పొలీసులు స్పష్టత నిచ్చే అవకాశం లేకపొలేదు.మూడు దశాబ్ధాల ఉద్యమానికి తెములుగు జిల్లా గోవిందరావు పేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మూడు దశాబ్ధాల క్రితమే ఉద్యమంలోకి వెళ్లాడు.పార్టీలో అంచెలంచెలుగాఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్( బికే ఏఎస్ ఆర్) కార్యదర్శి గా భాద్యతలు నిర్వహించాడు.హరిభూషన్ తర్వాత రాష్ట్ర కమిటీ కార్యదర్శి పదవి కోసం బడే చొక్కరావు (దామోదర్ ) ఆజాద్ మధ్య పొటీ నెలకొంది.దీంతో కేంద్రకమిటి జోక్యం చేసుకొని చంద్రన్న ను ఇంచార్జిగా కొనసాగించింది.తర్వాత ఆ బాద్యతలను దామోదర్ కి అప్పగించారు.ఆ సమయంలో ఇరువురి మధ్య ఆదిపత్య పొరు నడిచినట్లు తెలిసింది.ప్రస్తుతం దామోదర్ తో ఉన్న విభేదాల కారణం ఉద్యమంలో వచ్చిన లోటుపాట్ల కారణంగానే లొంగిపొతున్నట్లు తెలిసింది.గత నాలుగు ఐదు నెలలుగా ఉద్యమానికి దూరంగా ఉండి ప్రస్తుతం లొంగిపొతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఆజాద్ పై 10 లక్షల రివార్డు ఉంది.అతని భార్య నగరం సుజాత ఉద్యమంలో ఉన్న సమయంలో అమెను పొలీసులు అరెస్టు చేసారు.బెయిల్ పై వచ్చిన అమె ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటుంది.ఆజాద్ తోపాటు మరో ముగ్గురు అన్నదమ్ములు ఉండగా ఒకరు మృతిచెందినట్లు తెలిసింది.టెక్నికల్ ఇంచార్జి రమేష్‌పెద్దపల్లి జిల్లా రామగుండం కు చెందిన రమేష్ 1999 ఉద్యమంలోకి వెళ్లి రాష్ట్ర కమిటి సభ్యుడు వరకు ఎదిగాడు.ప్రస్తుతం రాష్ట్ర కమిటి టెక్నికల్ ఇంచార్జిగా పనిచేస్తున్నాడు.ఇతని పై 5లక్షల రివార్డు ఉంది.

# నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు?

### రేపటి క్యాబినెట్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆశలు
### నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు పై ప్రభుత్వం పాజిటివ్ ఆలోచనలో ఉందా
### ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఇచ్చిన మాట నిలబడేనా
### పట్టణ అభివృద్ధి ప్రాధాన్యం పొందుతుందా, లేక రాజకీయ సమీకరణలకే ప్రాధాన్యం ఇస్తారా
### నేటి ప్రశ్నలకు రేపటి క్యాబినెట్ సమావేశమే సమాధానం ఇవ్వనుంది.

**నెక్కొండ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యం లో రేపు జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో నెక్కొండ పట్టణ ప్రజల్లో మున్సిపాలిటీ ఏర్పాటు పై కొత్త ఆశలు మెదలయ్యాయి. నెక్కొండను మున్సిపాలిటీగా మార్చాలన్న కోరిక ఏళ్లుగా పెండింగులో ఉండగా, ఈసారి సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చేనా అన్న ఉత్కంఠ నెలకొంది.నెక్కొండ రాష్ట్రంలో ఇప్పటికీ మున్సిపాలిటీ హోదా పొందని ఏకైక పట్టణంగా ఉండటమే ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల హామీ ఇచ్చినప్పటికీ, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాకపోవడంతో మున్సిపాలిటీ ఏర్పాటు నిలిచిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించడంతో నెక్కొండ ప్రజల్లో కొత్త ఆశలు కలిగాయి. ముఖ్యమంత్రితో విబేధాల కారణంగా నిర్ణయం వాయిదా పడిందని భావించిన ప్రజలు, ఇప్పుడు ఇద్దరి మధ్య మంచి అనుసంధానం నెలకొనడంతో మున్సిపాలిటీపై సానుకుల నిర్ణయం వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.రేపటి క్యాబినెట్‌లో నెక్కొండ మున్సిపాలిటీ ప్రతిపాదన చర్చకు వస్తే, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే నెక్కొండ ను మీనాహాయించి ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. సర్క్యులర్ జారీ అయితే, మున్సిపాలిటీ ఏర్పాటుకు అవసరమైన విధి విధానాలను పూర్తి చేసేందుకు ఆరు నెలల గడువు లభిస్తుంది.ఈ సమావేశంలో మున్సిపాలిటీ ఏర్పాటుపై స్పష్టత రాకపోతే, స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున మరోసారి నెక్కొండ అభివృద్ధి వాయిదా పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...

### నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలి మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్

రేపు జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నెక్కొండ పట్టణాన్ని మున్సిపాలిటీగా ప్రకటించి, పట్టణ ప్రజల దీర్ఘకాల కోరికను నెరవేర్చాలని మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ సూచించారు.మున్సిపాలిటీ హోదా లభిస్తే నెక్కొండ పట్టణ అభివృద్ధి కొత్త దిశలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల నుంచి నెక్కొండను మినహాయించి, ముందుగానే మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గటిక అజయ్ కుమార్ కోరారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రేపటి క్యాబినెట్‌లో ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల ఆకాంక్షను తీర్చాలని ఆయన అభిలషించారు.

### క్యాబినెట్‌లో నెక్కొండ మున్సిపాలిటీ అవకాశముంద టీపీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి

రేపు జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు అంశం చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయని నర్సంపేట టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి వెల్లడించారు. నెక్కొండ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మున్సిపాలిటీ ప్రతిపాదనపై ప్రభుత్వం అనుకూలమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా, రేపటి క్యాబినెట్ సమావేశంలో మున్సిపాలిటీ ఏర్పాటు చర్చకు రాని పక్షంలో, పట్టణ ప్రజల కోరికను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, మున్సిపాలిటీ కోసం తాము నిరంతరం కృషి చేస్తామని రంజిత్ రెడ్డి తెలిపారు.నెక్కొండ పట్టణ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ ఏర్పాటు అత్యవసరమని, ఇందుకు అన్ని స్థాయిల్లో ఉద్యమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యే మాధవరెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టాలి.బీఆర్ఎస్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన మున్సిపాలిటీ ఏర్పాటు హామీని నెరవేర్చాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ కోరారు. నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటులో గత రెండు సంవత్సరాలుగా చోటుచేసుకున్న ఆలస్యానికి ముఖ్యమంత్రి–ఎమ్మెల్యే విభేదాలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.ఇప్పుడు ఇద్దరి మధ్య సయోధ్య నెలకొన్న నేపథ్యంలో, రాకపోకలు, అభివృద్ధి కార్యక్రమాలు సహజ స్థితికి చేరుకున్నాయని రమేష్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం కాంట్రాక్ట్ పనులపై చూపుతున్న శ్రద్ధను మున్సిపాలిటీ ఏర్పాటుపై చూపించి, నెక్కొండ పట్టణ ప్రజల ఆకాంక్షను తీర్చాలని ఎమ్మెల్యే మాధవరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## సర్దార్ వల్లభాయ్‌పటేల్ అడుగు జాడల్లో
# ప్రతీఒక్కరూ పయనించాలి

**– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :** నవభారత నిర్మాణంకోసం నిరంతరం కృషిచేసిన మహావ్యక్తి సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతీఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్క్ ఆవరణంలో కేంద్రయువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వశాఖ, మేరా యువభారత్ వరంగల్‌సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్రను జెండాఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్నిభాషలు మాట్లాడిన ఎన్నిప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రంవచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారతదేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధనకోసం పనిచేయాలన్నారు. భారతదేశాన్ని స్వయంసమృద్ధిగా మార్చడానికి ప్రతీపౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతీఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం మేరా యువభారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025" అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అన్నారు. ఈమార్చ్, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందన్నారు. ప్రతీ జిల్లావ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈరోజు జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించుకోవడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్, మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఎమ్మార్వో హుస్సేన్, మేర భారత్ జనగామ వాలంటీర్ హరీష్, నామినేటెడ్ సభ్యులు రమేష్ అంజిరెడ్డి, శశిధర్‌రెడ్డి, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ వాలంటీర్లు, నామినేటెడ్ సభ్యులు శశిధర్‌రెడ్డి, అంజిరెడ్డి, రమేష్, మహిళాసంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలిలో స్వల్ప మార్పులతో
# మధుమేహం నియంత్రణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం .. జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ డాక్టర్.శ్రీజ

**ఖమ్మం వైద్య విభాగం,నవంబర్15(ప్రభాత వార్త)** మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిరక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు.ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.దైనందిన జీవితలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరంజిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.రామారావు మాట్లాడుతూ..మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ.. మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు.

# నేడు సువర్ణ లక్ష్మి దాంపత్య మహాయాగం

పరకాల నవంబర్ 15 (ప్రభాత వార్త)



పరకాల నియోజకవర్గం లోని దామెర గ్రామ శివారులో ఆదివారం సువర్ణ లక్ష్మీ దాంపత్య మహాయాగం నిర్వహిస్తున్నట్లు శాసనమండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి తెలిపారు. శనివారం సువర్ణ లక్ష్మీ దాంపత్య మహాయాగ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ సువర్ణ లక్ష్మీ దాంపత్య మహా యాగం అనేది హిందూ సంప్రదాయంలో జరిపే ఒక యాగమని, ఇది ముఖ్యంగా సంపద, సంరక్షణ, మరియు దాంపత్య సౌఖ్యం కోసం చేస్తారన్నారు ఈ యాగం లక్ష్మీదేవిని ఆరాధిస్తూ, ఆమె అనుగ్రహం కోసం చేస్తారని,దీనిని వివిధ రూపాలలో నిర్వహిస్తారు.భార్యాభర్తల బంధాన్ని, దాంపత్య ధర్మాన్ని పటిష్ఠం చేయడం ఈ యాగం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.యాగంలో లక్ష్మీదేవిని ప్రత్యేకంగా పూజించడం, యాగ సంస్కృతులలో భాగంగా ఆచారాలను పాటించడం జరుగుతుందని తెలిపారు.హిందూ ధర్మంలో, ఆచారాలు, సంస్కృతులు, యాగాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ఆదివారం జరిగే యాగానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఏడు వేల జంటలు యాగంలో పాల్గొనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవధూత రామదూత స్వామి రానున్నట్లు చెప్పారు. 15 వేలకు పైగా భక్తులు యాగానికి రానున్నట్లు పేర్కొన్నారు. పార్కింగ్, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# హలో బిసి చలో కామారెడ్డి

## కామారెడ్డి ఆక్రోష సభకు బయలు దేరిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ

నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బీసీ ఆక్రోష సభ కు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, బీసీ జేఏసీ, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు ధర్మ స్వరాజ్ పార్టీ నాయకులు బయలుదేరారు.42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభకు జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ చీఫ్ జస్టిస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్, చిరంజీవిలు ఐఏఎస్ రిటైర్డ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్, డాక్టర్ విశారదన్ మహరాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ , బాలరాజు గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ గార్ల పిలుపు మేరకు శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రం నుండి ప్రతి మండల కేంద్రం నుండి రెండు మూడు కార్ల చొప్పున అదేవిధంగా వివిధ ప్రవేటు బస్సుల ద్వారా ఎవరికి వారే సొంత వాహనాల తీసుకొని స్వచ్ఛందంగా బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు విద్యావంతులు ఉద్యోగులు మహిళలు విద్యార్థులు అందరూ తమ తమ వాహనాలను సమకూర్చుకొని దాదాపుగా 500 మందికి పైగా బయలుదేరారు. కామారెడ్డి బీసీ ఆక్రోష సభ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని మరియు కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జరగబోయే 15 నవంబర్ 2025న కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ రితిది ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య పద్మశాలి, మరియు డాక్టర్ కూరపాటి రమేష్ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్ మేకల సుమన్ మరియు, డాక్టర్ కే వీరస్వామి ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ ఇస్లావత్ మోహన్ నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మూడు వీరన్న నాయక్ జిల్లా నాయకులు హనుమకొండ జిల్లా కార్యదర్శి గుగులోతు రాజన్న నాయక్ ఆర్గనైజర్ గొల్లపల్లి సురేష్ గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు శ్రీ బాబు యాదవ్ జాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మాటేటి బాలకృష్ణ కిరణ్ పద్మశాలి గారు, ఎం జె ఎస్ జిల్లా అధ్యక్షులు సిలువేరు రవి, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, కెమ్ సత్తి నాగరాజు జిల్లా నాయకులు రొడ్డ మురళీకృష్ణ, దామెర



# 17వ తేదీన ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.

## శ్రీధర్ల ధర్మేంద్ర పిలుపు

నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




శనివారం హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద 17వ తేదీ సోమవారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ బకాయిల సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ల ధర్మేంద్ర రిటైర్మెంట్ బకాయిలు రాని పెన్షనర్లకు పిలుపునిచ్చారు. అనంతరం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ బకాయిల సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ల ధర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి దేవదాసు లు కరపత్రాలు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అనేక విజ్ఞాపన పత్రములు కూడా సమర్పించడమైనది. కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన రాక పోవడం తో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా బకాయిలు అందక రిటైర్డ్ ఉద్యోగులు చాలామంది మానసిక వేదనతో చనిపోతున్నారు, ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. మార్చి 2024 నుండి నవంబర్ 2025 వరకు రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలను 20 నెలలు గడిచినా చెల్లించకపోవడం దారుణమని, పెన్షనర్లను మానసికంగా వేధించడమేనని, తీవ్ర అనారోగ్యానికి గురి చేయడం ప్రభుత్వానికి సరియైనది కాదని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో పెన్షనర్లు పిల్లల పెండ్లి చేయలేక, ఇల్లు కట్టుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక, బ్యాంకు ఈయంఐ లు చెల్లించలేక వృద్ధ తల్లి దండ్రులను చూసు కోలేక నానా ఇబ్బందులకు గురిఅవుతూ,తమ ఆరోగ్యాన్ని బాగు చేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 26 మంది రిటైర్డ్ అయిన పెన్షనర్లు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో బాధతో, కృంగిపోయి, ఆరోగ్యం క్షీణించి చనిపోవడం జరిగినది. ఇప్పటికైనా రాష్ట్రం ముఖ్యమంత్రి రిటైర్డ్ అయిన 13000 వేల కుటుంబాలను ఆదుకోవాలని కోరినారు.17వ తేదీ న హైదరాబాదులో ఇందిరా పార్కు లో జరిగే ధర్నాకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎండి అబ్దుల్ గఫార్, ఈ. ఇంద్రసేనారెడ్డి పి. సంజీవరెడ్డి, కె.సారయ్య, డాక్టర్ బి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మేధా కాన్సెప్ట్ స్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు

నవంబర్ 15 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త)




కాజిపేట్ రహిమత్ నగర్ లో మేధా కాన్సెప్ట్ స్కూల్ డా.వి.మధుకర్ రెడ్డి, చైర్మన్, సెక్రటరీ, వి.దివ్య శ్రుతిరెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. చైర్మన్, డా.వి.మధుకర్ రెడ్డి,మాట్లాడుతూ, బాలల హక్కులు,విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశంలో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 న భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజున జరుపుకుంటారు, అతను పిల్లలను ఇష్టపడేవాడు,పిల్లల పట్ల నెహ్రూకున్న ప్రేమ కారణంగా ఆయనను "చాచా నెహ్రూ" అని పిలుస్తారు.!!ప్రపంచవ్యాప్తంగా బాలల హక్కుల ప్రకటనను ఐక్యరాజ్యసమితి ఆమోదించిన నవంబర్ 20న ప్రపంచ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు



# కొనుగోలు కేంద్రం పరిశీలన

ఐనవోలు,ప్రభాతవార్త

ఆరుగాలం శ్రమించి పండించిన పంట దళారుల బారిన పడ కుండా ప్రభుత్వం సరైన గిట్టు బాటు ధర కల్పించాలని బి ఆర్ఎస్ మండల కన్వీనర్ తంపుల మోహన్ డిమాండ్ చేశారు.నందనం సొసైటీ ఆధ్వ ర్యంలో ఏర్పా టు చేసిన కొను గోలు కేంద్రాన్ని ఆయన బిఆర్ ఎస్ నాయకులతో కలిసి సంద ర్శించి పరిశీలించారు.ఈ మేర కు మక్కల కొనుగోలుపై రైతుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పోలపల్లి రామ్మూర్తి, గడ్డం రఘు వంశీ, తదితరులున్నారు

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ II వా వాల్ పోస్టర్ ప్రదర్శన..

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 16



ఈరోజు మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది ఇందులో ఏ జెండా పల్లె పల్లెకు ముదిరాజు జెండా ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా తెలంగాణ ముదిరాజ్ మహాసభ డిమాండ్ ఏమనగా బి సి డి లో ఉన్న ముదిరాజులను బిసిఏలోకి మార్చే విధంగా మరియు గౌడ కులస్తులకు మరియు నేతన్నలకు 50 సంవత్సరాల వృద్ధాప్య పింఛన్ మత్స్యకారులకు కూడా 50 సంవత్స రాలు దాటిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ మత్స్యశాఖకు 3000 కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి మత్స్యకారులకు ఎంత చేప పిల్లలకు బదులు సొసైటీలకు రైతు భరోసా లాగా డబ్బులు కేటాయించి ఇవ్వవలెను ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్ మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల లక్ష్మీనారాయణ మండల ఉపాధ్యక్షులు కనుకుట్ల యాకయ్య ముదిరాజ్ ఇట్టి కార్యక్రమంలో రాయపర్తి మండల మత్స్యపార శ్రామిక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# నృసింహాలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో శనివారం రాత్రి కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు హైదరాబాదులోని పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి ఒడిస్సి కూచిపూడి నృత్య ప్రదర్శనలో చిన్నారుల ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అధికారులు,పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

మల్హర్ రావు, నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ చాట్లపల్లి పురుషోత్తం శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్ మరణం చెందాడు. రేషన్ డీలర్ గా ఎంతో కాలం నుండి సేవలందిస్తూ అందరికీ సుపరిచితుడైన పురుషోత్తం మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

### వివరాలు వెల్లడించిన ఎస్సై శ్రీనివాస్

కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త



కాటారం మండలంలో ఈ నెల 12న దేవరంపల్లి గ్రామంలోని అనంతుల రాజసమయ్య యొక్క కిరాణా షాపు నందు దొంగతనం చేసిన గోపాల్ పూర్ గ్రామానికి చెందిన ఆకుదారి శ్రీకాంత్, దుర్గం బద్రీనాథ్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు . నిందితులు విచారణలో భాగంగా మీరు చేసిన మరికొన్ని దొంగతనా లని ఒప్పుకోవడం జరిగినదన్నారు. ఈ నిందితుల నుండి 8300 నగదును రెండు మొబైల్ ఫోన్ లను, నాలుగు ట్రాక్టర్ బ్యాటరీలను, ఒక హోమ్ థియేటర్ ను చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సొసైటీ చైర్మన్

మల్హర్ రావు, నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య కుమారుని వివాహం కాటారం లోని ఎల్ జి ఫంక్షన్ హాల్ లో శనివారం అంగరంగ వైభవంగా జరిగిన వివాహానికి తాడిచర్ల ప్యాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన రథోవర్లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెద్ద తుండ్ల మాజీ గ్రామ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు మేనం సతీష్ అడివాలా మహేష్ మాజీ సర్పంచ్ రాజ్ నాయక్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధుకర్

కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త




కాటారం మండలం మద్దుల పల్లి ఎల్ జీ గార్డెన్ లో 10 టీవీ రిపోర్టర్ అడప రమేష్ పుత్రిక నవ్య శ్రీ - కుమార స్వామి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదింప చేశారు. ఆయన వెంట కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, టిఆర్ఎస్ పార్టీ కాటారం మండలం ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండలం యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, ఊర వెంకటేశ్వరరావు, జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్, కామిడీ ప్రమోద్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

### ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్

మల్హర్ రావు, నవంబర్ 15, ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల స్వరూప రాజయ్య ల కుమారుడు కుమారస్వామి నవ్య దంపతుల వివాహ వేడుకలు శనివారం కాటారంలో జరగగా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, కుంట సదానందం, తిత్రి సమ్మయ్య గౌడ్, జంపయ్య, దుద్దిల్ల సత్యం, గుంటుకు తిరుపతి, పల్లెర్ల మధు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి

కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం బాల్యవివాహాల నివారణ చట్టంపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారిణి మల్లేశ్వరి మాట్లాడుతూ.. బాల్యవివాహాలు తీవ్రమైన సామాజిక సమస్య అని, చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం బాల్యవివాహాలు నేరమని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సి న అవసరం ఉందని విద్యార్థులకు వివరించారు. అలాగే చిన్నారులు ఏదేని ప్రమాదంలో ఉన్నప్పుడు లేదా సహాయం అవసరం ఉన్నప్పుడు సంప్రదించేందుకు 1098 చిన్నారుల సహాయ టోల్ ఫ్రీ నంబర్ పై పూర్తి సమాచారం అందించారు. ఏవైనా సమస్యలు, వేధింపులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 1098 కు కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సందేహాలను తీర్చారు. విద్య, భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. చిన్నారుల హక్కుల పరిరక్షణలో సమాజం మొత్తం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిడిపిఓ రాధిక, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు

మహాదేవపూర్, నవంబర్ 15, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ శివారులో ముగ్గురు అనుమానితులు పశువులను అక్రమంగా తరలిస్తున్నారని మహాదేవపూర్ పోలీసులకు సమాచారం అందగా వెంటనే మహాదేవపూర్ పోలీసులు అక్కడికి చేరుకోగా, అక్కడ కాటారం గ్రామం, దేవదుల గ్రామం కన్నాయిగూడెం మండలం మరియు బిట్టుపల్లి గ్రామం మంథనీ మండలం నకు చెందిన ముగ్గురు వ్యక్తులు పశువులను అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకుని, వారి వద్ద నుండి ఒక వాహనంలో 8 ఎద్దులు, ఒక లేగ దూడను స్వాధీనం చేసుకోవైనదని మహాదేవపూర్ పోలీసులు తెలిపారు. అట్టి ముగ్గురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనైనదని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## సుగంధ ద్రవ్యాల జాతీయ సెమినార్ లో మండల రైతులు

మల్హర్ రావు, నవంబర్ 15, ప్రభాతవార్త




మండలంలోని పెద్ద తుండ్ల గ్రామంలోని చిల్లీ ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ కంపెనీ రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో నిర్వహిస్తున్న ఐ టి సి కంపెనీ వారి సుగంధ ద్రవ్యాల జాతీయ సెమినార్ పాల్గొనడం జరిగింది. ఈ సెమినార్ కు నేషనల్ స్పైసెస్ బోర్డ్ అధికారులు మరియు దేశంలోని వివిధ రాష్ట్రాల ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజర్లు పాల్గొని సుగంధద్ర ద్రవ్యాల ఉత్పత్తిలో పాటించవలసిన మెలకువలను , యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని మిరప పంట సాగు విధానంలో నూతన మెలకువలు నేర్చుకోవడం జరిగిందని చింతలపల్లి మల్హర్ రావు తెలిపారు. మిరప రైతులు బందారి నర్సింగరావు , భోగి వినోద్ కుమార్, బందారి రఘుపతి పాల్గొన్నారు.

## మిర్యాలపెంట గ్రామంలో సాగు రైతులకు కార్డుల పంపిణీ

### సేంద్రీయ ఎరువుల పట్ల

### ఏజెన్సీ రైతులకు అవగాహన కార్యక్రమం

### ఏఓ రాజు

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 15.



మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామం ఇసుకమేధిని మండల వ్యవసాయ అధికారి రాజు వారి సిబ్బంది శనివారం సందర్శించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను కలుసుకున్నట్లు వారు తెలిపారు. అకర్బన ఎరువుల వాడకాన్ని యూరియాను తగ్గించి, సమగ్ర పోషక నిర్వహణ, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని వాడటం వల్ల భూమి సారవంతంగా మారి పంటల దిగుబడి ఎక్కువగా సాధించవచ్చు అని అన్నారు. సేంద్రీయ ఎరువులు ప్రోత్సహిస్తామనే ప్రతిజ్ఞ చేశారు. పంటల నమోదు, సమగ్ర ఎరువుల యజమాన్య పత్రం ద్వారా వారి గ్రామంలో యూరియాను పంపిణీ చేసినట్లు తెలిపారు. బయ్యారం వ్యవసాయ శాఖ అధికారి ఏఓ రాజు తమ ఇంటి వద్దకే కార్డుల పంపిణీని చెయ్యడం పట్ల రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, ఈ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అధికారులను రైతులు అభినందించినట్లు వారు తెలిపారు. ఏఇఓ, తేజస్విని, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం పాలన నినాదం తో తెల్లోళ్ల పైకి తొలి ఆదివాసీ బాణం బిర్సా ముండా

**కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్ లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా 150 వ జయంతి నిర్వహించారు. కార్యక్రమన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను తొలిసారి వ్యతిరేకించి స్వయంపాలన నినాదంతో భారతదేశంలోని ఆదివాసి ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రధాత బిర్సా ముండా అన్నారు. బిర్సా ముండా భారతీయ గిరిజన స్వాతంత్ర సమరయోధుడు మరియు జానపద నాయకుడు బిర్సా 19వ శతాబ్దంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ముండా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు.నవంబర్ 15 1875 బెంగాల్ ప్రెసిడెంట్ లోని ఉలిహాట్ (ప్రస్తుతం ఝార్ఖండ్ రాష్ట్రం లో ఉంది) ముండా తెగకు చెందిన సుగుణ ముండకర్మి హాటు దంపతులకు బీర్సా జన్మించాడు.ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు.బిర్సా ముండా బాల్యంలో చదువుకోవాలంటే క్రిస్టియన్ మతంలోకి చేరాలి అని బ్రిటిష్ వారు రూల్స్ పెట్టారు.ఆ నిబంధనలు నచ్చని బీర్సా బ్రిటిష్ వారి ఆగడాలకు దోపిడీలకు అణిచివేతలు చూస్తూ పెరిగి పెద్దవాడు అయ్యాక ఆదివాసీ ప్రజల పేదరికన్ని బాధలను చూసి బ్రిటిష్ వారి నుండి తమ తెగ ప్రజలకు స్వయ పాలన కావాలని స్వేచ్ఛగా బ్రతకాలని బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా పోరాటం మొదలు పెట్టాడు.18861894 నాటి సర్దారీ ఉద్యమం బిర్సా ముండా తిరుగు బాటుకు ఆధారం. ఇది భూమిజ్‌ముండా ముఖ్య నాయకుల నాయకత్వం లో పోరాడింది.1894 అక్టోబర్ 01 బ్రిటిష్ వారి పై పన్ను మాఫీ కోసం ఉద్యమం. 1895లో బీర్సా అరెస్టు అయి రెండు సంవత్సరాలు



ఖిఖిహజరిబాగ్ఖిఖి సెంటర్ జైలు లో శిక్ష అనంతరం జైలు నుంచి బయటికి వచ్చాక బీర్సా ముండా తన తెగ ప్రజలకు నైతిక విలువలు గిరిజన సాంస్కృతి సంప్రదాయాలు ఆచరించాల్సిన అవసరాన్ని వివరించారు.మన దేశ సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని సూచించాడు. ఆరోజుల్లో తెల్లోళ్ల వాళ్ళ తాబేధార్లు ఆదివాసిల సాగు భూములకు పన్నులు విధించేవారు. వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారు భూములుగా మార్చేవారు. దీంతో చాలామంది ప్రజలు అస్సాంలోని తేయకు తోటల్లో కూలి పనుల కోసం వలస వెళ్లేవారు దీన్ని గమనించిన బిర్సా ముండా వనజీవులందరినీ సమావేశపరిచి బ్రిటిషర్ల కప్పాలపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. తెల్లోలను తరిమికొట్టాలని పిలుపునిచ్చాడు. అనుచరులతో కలిసి బాణాలు విల్లంబులు ఆయుధాలు ధరించి 1899 డిసెంబర్ 24 న భారీ ఉల్ గులాన్ (తిరుగుబాటు ర్యాలీ)నిర్వహించాడు.ఈ చర్యలను గమనించిన బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి 1900 సంవత్సరంలో ఫిబ్రవరి 3న బంధించి రాంచి జైలుకు తరలించి అక్కడ గుట్టు చప్పుడు కాకుండా విశ్వప్రయోగం చేసి బలి తీసుకున్నారు. పట్టుమని పాతికేళ్ల కూడా నిండని వయసులోనే దేశాన్ని పరాయి పాలన నుంచి విడిపించడం కోసం పరితపించిన ఒక ఆశాజ్యోతి బంది ఖానాలో నాలుగు గోడల మధ్య 1900 జూన్ 9న ఆరిపోయింది.అనంతర కాలంలో బీర్సాస్ఫూర్తితో ముండా, ఒరియన్,సంతాలు తెగలు తమ హక్కులను సాధించుకున్నారు,ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయంపాలన అధికారం రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ద్వారా లభించింది.తరువాత వందేళ్ళకు (2000 నవంబర్ 15 న) ఆయన జయంతి నాదు దేశంలో 28వ రాష్ట్రంగా జార్ఖండ్ ఏర్పడింది.ఆ రాష్ట్ర ప్రభుత్వం బిర్సా ముండా సేవలను తగిన విధంగానే గుర్తు చేసుకుంటుంది.ఝార్ఖండ్ రాజధాని రాంచీలో బిర్సా ముండా పేరిట ఒక యూనివర్సిటీ,ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్,కాలేజీలు,పోస్టల్ స్టాంపులు,ఇతర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పింది. ఆదివాసి విప్లవ వీరుడు బిర్సా ముండా నాటి బీహార్ లోని ఖిఖిడోమరి హిల్స్ఖిఖి తన పోరాటాన్ని ప్రారంభించాడు. ఆ కొండల నుంచే అప్పటి బ్రిటిష్ పాలకులపై ఆయన యుద్ధ మొదలుపెట్టాడు. దీంతో బీర్సా ముండా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఇక్కడి కొండల్లో ఓ స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు.బిర్సా ముండా జయంతిని భారత ప్రభుత్వం నవంబర్ 15 2021 నుండి ఖిఖిజన జాతీయ గౌరవ్ దివాస్ఖిఖి గ ప్రకటించి ప్రతి సంవత్సరం జరుపుకుంటుంది.దేశ రాజధాని ఢిల్లీ లోని సరయ్ కాలే ఖాన్ పేరు ని ఖిఖిబిర్సా ముండా చౌక్ఖిఖి గ ఇటీవల మార్చబడింది.బిర్సా ముండా భారతీయ ఆదివాసీ స్వాతంత్ర సమర యోధుడు, జానపద నాయకుడు భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు ఇతడి గౌరవార్థం భారతపార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది ఈ విధంగా గౌరవించబడిన ఏకైక ఆదివాసి పోరాట యోధుడు బిర్సాముండా అని అన్నారు.కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు అగబోయిన రవి కుంజ నర్సింగ రావు పూనేం సందీప్ ఈక విజయ్ మల్లెల సారయ్య ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు సిద్ద బోయిన బిక్షం,కంగాల లక్ష్మీ మ్మ నర్సు, సిద్ద బోయిన లక్ష్మీ మ్మ నారాయణ (డీలర్)ఆదివాసీ ప్రజా ప్రతినిధులు వజ్జ సారయ్య ఇర్ప రాజేశ్వర్ రావు తోలేం అనంత రావు ఆదివాసీ దొర పటేల్లా సంఘం వట్టం శ్రీను బాబు ఆదివాసీ నాయకులు కల్తీ రంజిత్ వట్టం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం

**గోదావరిఖని, ప్రభాత వార్త:** ఆర్.జీ-1 ఏరియాకు కార్పొరేట్ (ఆర్ అండ్ డి) జీఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. వెంకటరమణ గారిని ఆర్.జీ-1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ , వివిధ గనులు, విభాగాల అధికారులు సత్కరిం చారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వెంకటరమణ కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన జీఎం లలిత్ కుమార్ .. ఇంతకుముందు ఆర్.జీ-3 ఏరియాలో ఓసిపి-2 ప్రాజెక్ట్ అధికారి గా ఉన్నప్పుడు వెంకటరమణ చూపిన కృషి, క్రమశిక్షణ ప్రశంసనీయమని అన్నారు. విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, జాగ్రత్తల వలన కంపెనీకి లాభాలు చేకూరాయని కొనియాడారు. కార్పొరేట్ ఆర్ అండ్ డి జీఎంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో యస్.ఓ. టు జీఎం చంద్రశేఖర్, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, వై.రమేష్, అధికారులు సాయి ప్రసాద్, ఆంజనేయులు, రాంమో హన్‌రావు, ధనలక్ష్మి మ్మబాయి, వరప్రసాద్, జితేందర్‌సింగ్, బీమా, లక్ష్మి మ్మరాజం, శ్రీధర్, నాగుల వేణు, సాంబశివరావు, వేణు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపుపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**ఓదెల, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా శనివారం ఓదెల మండల కొలనూర్ రైల్వే గేట్ వద్ద సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అలాగే హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అలాగే కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి సంబరాలు చేసి హర్షం వ్యక్తం చేసి స్వీట్ పంచారు ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణరెడ్డి లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారుపెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు సంబరాలు జరుపుకున్నారు...ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సామ ఢిల్లీ శంకర్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసి మాజీ డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్, గాజుల

## స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా ప్రారంభమైన బాలోత్సవం

**మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల బాలోత్సవం లోని స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా శనివారం ప్రారంభమైంది. మొదటి రోజు ఉపన్యాస పోటీలు, క్లాసికల్ నృత్యాలు, ఫోక్ డాన్స్ సోలో అలరించాయి. ముఖ్య అతిథిగా సౌత్ జోన్ చైర్మన్, మాజీ కొండగట్టు ఆలయ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ రాగినేని రవీందర్రావు పాల్గొని విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో బహుమతులు పొందే విధంగా విద్యార్థులు వారి సృజనాత్మకతను మరింత పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 12 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఫోక్ డాన్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కే.వనిత, అర్చన, దీపిక, మాధవి, సుహాసిని, అమల, సుధారాణి, రిజ్వానా, సునీత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు గుడ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో తోటి పాత్రికేయులు ఆయనతో జన్మదిన కేక్ కట్ చేయించి వేడుకలను చేపట్టారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలను ఆయనకు ఆ భగవంతుడు ప్రసాదించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, బొల్లబత్తుల రాజేందర్, అంకరి ప్రకాష్, వైశెట్టి రాజు, కాల్వ రమేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అర్కుట్ మల్లేష్, కొయ్యడ తిరుపతి, కత్తెర్ల తిరుపతి తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదం లో గాయాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలం లోని చిల్వాకోదూర్ గ్రామ లోని శివాజీ చౌక వద్ద జరిగిన కారు,ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటన లో ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సారంగాపూర్ మండలానికి చెందిన రాజ్ కుమార్, రవి లు ద్విచక్ర వాహనంపై గొల్లపల్లి వైపు నుండి వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు చిల్వాకోదూర్ శివాజీ చౌక్ వద్ద అబ్బాపూర్ గ్రామం వైపు మలుగుతుండగా ఇరు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. స్థానికులు 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు

## స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా ప్రారంభమైన బాలోత్సవం

**మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల బాలోత్సవం లోని స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా శనివారం ప్రారంభమైంది. మొదటి రోజు ఉపన్యాస పోటీలు, క్లాసికల్ నృత్యాలు, ఫోక్ డాన్స్ సోలో అలరించాయి. ముఖ్య అతిథిగా సౌత్ జోన్ చైర్మన్, మాజీ కొండగట్టు ఆలయ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ రాగినేని రవీందర్రావు పాల్గొని విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో బహుమతులు పొందే విధంగా విద్యార్థులు వారి సృజనాత్మకతను మరింత పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 12 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఫోక్ డాన్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కే.వనిత, అర్చన, దీపిక, మాధవి, సుహాసిని, అమల, సుధారాణి, రిజ్వానా, సునీత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి

**బర్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి తాటి మోనిక**

**వెంకటాపురం, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా బర్లగూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి తాటి మోనిక అధ్యక్షతన భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకను ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా బీర్స ముండా చిత్ర పటానికి సిద్దబోయిన సర్వేష్, కొర్స నర్సింహా మూర్తి పూలమాలతో జయంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి తాటి మోనిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకను బర్లగూడెం గ్రామపంచాయతీ లో నిర్వహించినట్లు తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, న్యాయవాది చింత సమ్మయ్య, తుడుందెబ్బ జిల్లా నాయకులు సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. తెల్ల దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన స్వతంత్ర సమర యోధుడు బీర్స ముండా అని కొనియాడారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి సమీపంలోని ఉలి హాట్ గ్రామం లో 1875 నవంబర్ 15 న జన్మించారు అని వారు తెలిపారు. 19 వ శాతబ్ద పు చివరి రోజుల్లో మధ్యప్రదేశ్, జార్ఖండ్, బీహార్, చతీష్గడ్ బ్రిటిష్ వారికీ వ్యతిరేఖంగా జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి బీర్స ముండా నాయకత్వం వహించడని అన్నారు. సామ్రాజ్య వాద వలస పాలకుల నిరంకుశంత్వానికి వ్యతిరేఖంగా పోరాటం చేసి భగవాన్ బీర్స గా పేరుగాంచినట్టు వివరించారు. ప్రజల నుండి అధిక పన్నులు వసూలు చేస్తూ, ప్రజలను చిత్రహింసలు గురి చేస్తున్న బ్రిటిష్ వారికీ వ్యతిరేకం గా ఎన్నో పోరాటాలు చేసారన్నారు. రవి హస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడగడలాడించిన మన్యం వీరుడు బీర్స



అని తెలిపారు. 1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే ఆదివాసీలు తెల్ల దొరల పై తిరుబాటు చేసారని అన్నారు. ఆదివాసీ యోధుల చరిత్రని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన బాధ్యత పాలకుల పైన ఉందని గుర్తు చేసారు. ఎంతోమందికి స్ఫూర్తిని ఇచ్చిన బీర్స ముండా స్వతంత్ర పోరాటమే నేడు సెంట్రల్ పార్లమెంట్ లో ఆయన విగ్రహం పెట్టడానికి కారణం అయిందన్నారు. బీర్స ముండా చరిత్రని పాఠ్యంశాల్లో పొందు పర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రకటనలో కోరారు.. మొట్టమొదటిసారిగా బర్లగూడెం గ్రామ పంచాయతీ లో బీర్స ముండా 150 జయంతిని నిర్వహించిన కార్యదర్శి తాటి మోనికకు పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు. పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో లో ఉంటున్నారని అన్నారు. అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పాయం రాంబాబు, పుష్ప, గోపి నాద్, పోతు రాజు, కుచ్చింటి చందర్ రావు, తాటి చందర్ రావు, పాయం రాంబాబు, శ్రీరామలు, రాజు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు..

## మండలంలో ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**



ఆదివాసి హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడి, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమ జ్వాలను రగిలించిన మహాయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం గోవిందరావుపేట మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కమిటీ సమావేశం రత్నం రాజేందర్ అధ్యక్షతన జరగగా, పార్టీ కార్యాలయంలో బిర్సా ముండా జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ,"ఆదివాసీల భూములు, అరణ్యాలు, జీవన విధానాలను కాపాడేందుకు బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా, ఆదివాసీ గిరిజన సమాజానికి స్వాభిమానం, స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన నాయకుడు ఆయన" అని పేర్కొన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న అటవీ హక్కులు, భూముల రక్షణ, వనరుల వినియోగంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. బిర్సా ముండా చూపిన దారి నేటి పరిస్థితుల్లో మరింత అవసరమైందని, ఆయన ఆలోచనలు కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ, కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, జ్ఞానం వాసు, చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, కట్ల బ్రహ్మాచారి, రత్నం ప్రవీణ్, తీగల ఆగి రెడ్డి, టి.ఎల్. రవి, జజ్జరి దామోదర్, దుగ్గి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య సెంటర్ ను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**
మండలం లోని నర్సాపూర్ గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించారు. సెంటర్లోని గదులను మందులను రిజిస్టర్లను వీక్షించి అత్యవసర చికిత్స మందులను సమకూర్చుకోవాలని లేని యెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి తీసుకోవాలని పేర్కొన్నారు . అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందిని హెచ్చరించారు. విపరీతమైన చలి ఉన్నందున , ప్రజలు ఎక్కువ సమయము చలిలో గడపకూడదని, శరీరాన్ని కప్పి ఉంచే దుస్తులను మరియు శరీరం వెచ్చగా ఉంచే దుస్తులను వాడాలని కోరారు. వేడిగా ఉండే



ఆహార పదార్థాలను తీసుకోవాలని ముఖ్యంగా వృద్ధులు పిల్లలు ఈ చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు జలుబు దగ్గు జ్వరం శ్వాస తీసు కోవడంలో ఇబ్బందులు ఉన్నట్ల యితే వెంటనే పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారించే చికిత్స చేయించాలని తెలిపారు. ఇట్టి విషయాలను గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ చీర్ల శ్రీకాంత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్త శారద మరియు అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆటలు, పాటల పోటీలు

**మంగపేట నవంబర్15, ప్రభాతవార్త.** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవము ను పురస్కరించుకుని, ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారము జిల్లా లో వార్షికోత్సవంలో భాగంగా, శనివారం మంగపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించు చున్న వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఆటల, పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని రవి తెలిపారు. ఇందులో భాగంగా వృద్ధులకు రన్నింగ్ , మ్యూజికల్ చైర్, పాటలు, సంగీత పోటీలను జిల్లా సంక్షేమ శాఖ, మహిళ, శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్యర్యాంలో నిర్వహించడం జరిగినది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా కేంద్రము నందు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవము నాడు బహుమతి ప్రదానము చేయడం జరుగుతుందని. ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భముగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రక్రములో జిల్లా సంక్షేమం అదికారి, తుల రవి, సీడీపీఓ ప్రేమలత, కార్యాలయపు సిబ్బంది నాగేంద్ర, అఫ్ఆర్ఓ గణేష్, ఆశ్రమ నిర్వాకురాలు కొమురగిరి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి ప్రణాళిక

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని 12 నవంబర్ 2025 నుండి 19 నవంబర్ 2025 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి టి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. 17 నవంబర్ 2025 న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల పోస్టర్ విడుదలతో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, 18 నవంబర్ 2025 న సంక్షేమ భవన్ లో వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 19 నవంబర్ 2025 వాకతాన్ ర్యాలీ, మెడికల్ క్యాంపు, 21 నవంబర్ 2025 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని వయోవృద్ధులందరు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ను విజయవంతం చెయ్యవలసినదిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలియజేశారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థలు పుస్తక ప్రదర్శన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**





58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో భాగంగా 2వ రోజున జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమంను నగర పురపాలక సంఘం కమిషనర్ జె.సంపత్ చే ప్రారంభించ బడినది. ఈ కార్యక్రమంలో అరుదైన పుస్తకములు, కాంపిటేటివ్ పుస్తకములు, చిన్నపిల్లలకు సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మికతకు సంబంధించిన పుస్తకములు ఇతర పుస్తకంలో ప్రదర్శించబడినవి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలు నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు సమ్మక్క, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు

## రాజీ ద్వారానే సత్వర న్యాయం

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘ కాలికాంగ కేసుల్ని కొట్లాడకుండా, రాజీ చేసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. రాజీ కోసం కక్షిదారుల్లో క్రమంగా వస్తున్న మార్పు అభినందనీయం అన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 92 కేసులు పరిష్కారం చేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ ఐ లు కిరణ్ కుమార్, అనిల్ కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే నేరాల నియంత్రణ

నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి సూర్యవర్ మంజుల





**కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త** పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో సమాజం లో నేరాల ను నియంత్రించ వచ్చునని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి సూర్యవర్ మంజుల అన్నారు. శనివారం మండల పరిధిలోని ముత్యాలమ్మ గూడెం ఆవాసం చిన్నపురి గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరిగేందుకు ప్రజలకు చట్టాలు, శిక్షలు, న్యాయ వ్యవస్థపై అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల అనేకమంది జీవితాలు జైలుపాలై వారి కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగిస్తే నేర రహిత సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చునన్న ఉద్దేశంతో న్యాయ సేవా సంస్థ ద్వారా విరివిగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అందువల్ల వారికి చట్టాలపై అవగాహన కల్పిస్తే మంచి సమాజ ఏర్పాటుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చదువులతోపాటు చట్టం న్యాయవ్యవస్థపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. న్యాయ శాస్త్రం అభ్యసిస్తే సమాజంలోని అన్నిరంగాలపై అవగాహన వస్తుందన్నారు. విద్యార్థులు చట్టాలపై తాము అవగాహన పెంచుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా తెలియజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, సీనియర్ న్యాయవాదులు బి.ప్రకాష్ రావు, డి.సోమయ్య, వంగూరు వెంకన్న, పాఠశాల ప్రిన్సిపాల్ పనసం మాధవి, ఏఎస్ఐ నాయని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త,



కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండంపల్లి నరసింహ, వరద సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు బద్దం రాములు పిలుపునిచ్చారు. ఈరోజు వరద గ్రామంలో గీత కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామ న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొలిపాక మాదయ్య, కమిటీ సభ్యులు బద్దం భిక్షం, దండెపల్లి వెంకన్న, బూడిగె సత్తయ్య, దండెపల్లి సైదులు, దండెపల్లి శ్రీను, దండెపల్లి రమేష్, కొండ చంద్రయ్య, దండెపల్లి యాదయ్య, బద్దం లాలయ్య పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి

జాతర సమయంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో

దుకాణాలు నడపాలి అని గ్రామసభ తీర్మానం



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త** తా డ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ లో కార్యదర్శి శ్వేత ,పేసా మొబైలైజర్ గొంది రమేష్ ఆధ్వర్యంలో లో స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.బిర్సా ముండా స్ఫూర్తి తో ముందుకు పోవాలి అని తీర్మానం చేసుకున్నారు. అనంతరం గ్రామసభ లో మేడారం జాతరకు ఊరట్టం ప్రాంతంలో నిర్వహించే బెల్లం దుకాణం, కొబ్బరి దుకాణాలు, కోళ్ల దుకాణాలు, మద్యం దుకాణం లు మొత్తం గ్రామపంచాయతీ కే ఇవ్వాలి అని తీర్మానం చేసి కలెక్టర్ కు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు చేర్ప వెంకట నర్సయ్య, కోటే రామయ్య, చేర్ప రవీందర్, గొంది సాంబశివరావు, పాయం నాగరాజు, చర్ప చంద్ర శేఖర్, చర్ప వీరమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

మృతుడి కుటుంబానికి రూ. 5వేలు నగదు అందజేసిన

అంతటి పారిజాత నర్సింహా గౌడ్



**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గుంటోజు వీరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి వీరయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యు లను ఓదార్చి, మనోధైర్యాన్నిచ్చారు. వీరయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి ఆమె రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, నాయకులు టేకుల అంజిరెడ్డి, అంతటి రాజు,కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, గోలి మహేష్, గోలి నరేష్, ముదువు యాదిరెడ్డి, దొండ యాదయ్య, చెరుకు నరేష్, మంకాల శ్రీను,చికిలంమెట్ల రాజశేఖర్, బైకానీ స్వామి ఉన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందారు. వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులతో బాధితులు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం పాకాల లింగస్వామికి రూ. 28వేలు, బోయ వెంకన్నకు రూ. 19,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసింది. ఈ మంజూరైన చెక్కులను శనివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి పార్టీ నాయకులతో కలిసి శనివారం లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఆపద సమయంలో అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆసరాగా ఉంటుందన్నారు. ఈపథకానికి అర్హులైన ప్రతిఒక్కరు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, నాయకులు జనపాల శ్రీను, సాగర్ల భిక్షం, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, గుత్తా రవీందర్ రెడ్డి, అయితరాజు నర్సింహా, గంగాపురం వెంకన్న, మర్రి సత్తయ్య, బోయ లక్ష్మయ్య, మర్రి శంకర్, పాకాల బాలరాజు, కొత్త పెంటయ్య, కురుపటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా నేటి యువత మార్గదర్శకం

**చిట్యాల, నవంబర్ 15, ప్రభాతవార్త** బ్రిటిష్ ధమనానికి మతమార్పిడులకు మాయకు ఎదిరించి నిలిచిన ఆదివాసీ మేధావి భగవాన్ బీర్సా ముండా నేటి యువతకు ఆదర్శమని ఏబీవీపీ నాయకులు అన్నారు. బీర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనజాతి గౌరవ దివస్ చేపట్టిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అగ్ని జ్వాలగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగం పట్టణ కార్యదర్శి కొంపల్లి సూర్య, ఉపాధ్యక్షుడు వంగూరి గణేష్, యశ్వంత్, ఫణీంద్ర, కావ్య, మాఫీ, నవ్య తదితరులున్నారు.



# బీహార్లో గెలుపు పై బిజెపి నాయకుల సంబరాలు



**చిట్యాల, నవంబర్ 15, ప్రభాతవార్త** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం పట్ల చిట్యాల పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. స్వీట్ అండ్ పంపిణీ చేశారు. రాబోయే పశ్చ రాష్ట్రాల ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధి ఎన్నో పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, చికిలం మెట్ల అశోక్, కన్నెబోయిన మురళి, కంచర్ల శంకర్ రెడ్డి, దామరోజు నాగరాజు, పాలకూరి వెంకన్న, సతీశ్ తదితరులు ఉన్నారు.

# వీరయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు

**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు గుంటోజు వీరయ్య అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు పార్టీ నాయకులతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి వీరయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి, మండల నాయకులు నెల్లికంటి నర్సింహా, అరూరి శ్రీను, బొంతల ఉపేందర్ రెడ్డి, శంభయ్య, నాతి వెంకట్రామయ్య, దేశబోయిన లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో రెండవ రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా, అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డీ విచ్చేసి సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠకులకు, విద్యార్థులకు సూచించారు గ్రంథాలయాలతో తనకు ఉన్న అనుభవాలను కూడా పంచుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ



కార్యదర్శి కె. శశిజాదేవి గారు, బిజూలీది డిప్యూటీ కమిషనర్ లీ. రవీందర్ గారు, పరకాల మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.రవి గారు, స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటు అసిస్టెంట్ అడిట్ ఆఫీసర్ వి. రమేష్ గారు మరియు గ్రంథపాలకుల్లు మలుసూరు, లీ.పురుషోత్తం రాజు, సీనియర్ అసిస్టెంట్ శీ.నిఖిల్, జూనియర్ అసిస్టెంట్ శి.సంతోష్ కుమార్, బి.రాజేష్, దిబీ.మమత మరియు సిబ్బంది ,పాఠకులు పాల్గొన్నారు

## సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



*పరకాల నవంబర్ 15 (ప్రభాత వార్త)*

సహకార సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ కు భూమి పూజ,ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయానికి భూమి పూజ చేశారు. పిఏసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఏసిఎస్ పెంచికల పేట నూతన భవనం ప్రారంభోత్సవం (నీరుకుళ్ళ లో) టీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పట్టివేత

హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్

*నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:నిందితుడు మిర్జా సరీముల్లాహ్ బేగ్ తన యాక్టీవ్ మోటార్ సైకిల్ మీదా నిషేధిత గుట్కా ప్యాకెట్స్ తరలిస్తుండగా ఎస్సై కిషోర్ మరియు బ్లూ కోల్ట్స్ టీం పట్టుకొని అతని దగ్గర నుండి 13 వేల రూపాయల విలువగల గుట్కాలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిషేధిత వస్తువులను ఎవరు అమ్మ రాదు, ఎవరు కొనరాదని, ఒకవేళ నిషేధిత వస్తువులు అమ్మిన కొన్న చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు.

## విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్



నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :శనివారం హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ కాకతీయ డిగ్రీ కాలేజ్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, షీ టీమ్స్ సేవలు, డయల్ 100 యొక్క ప్రాముఖ్యత, మహిళల స్వీయ రక్షణ !! చట్టపరమైన హక్కులు గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే, సైబర్ నేరాలు, వాటి నివారణ మరియు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి కూడా విద్యార్థినులకు వివరించడం జరిగింది. విద్యార్థులు సెల్ ఫోను మరియు ఇతర విషయాల మీద కాకుండా చదువుపై దృష్టి పెట్టి తమ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని తోటి వారికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉమెన్ ఏ ఎస్సై కమల, మంజుల హెచ్ సి, బ్లూకోల్ట్స్ టీమ్ నాయక్, కుమార్ లు మరియు సైబర్ వారియర్ కిరణ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు

*నవంబర్ 15 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)*



నిరుద్యోగ యువతి యువకులు ఆర్థిక ఇబ్బందులలో ఉండి,ఉన్నత చదువులు చదువుకోలేక పదవ తరగతి,ఇంటర్ విద్యలోనే అగిపోయి అపద పొంచివున్న పనులవైపు పరిశ్రమల వైపు, దినసరికూలి పనులవైపు వెళ్లుతున్నారు.చాలా మంది మహిళలు వివాహం తర్వాత చదువుకోలేకపోతున్నారు.ఈ అవకాశం లేక వంటింటికి పరిమితం అవుతున్నారు.కాని ఉద్యోగం చేస్తూ,మంచి జీవితం కొనసాగించాలని కొరుకుంటు వుంటారు. అలాంటి ఆర్థికంగా వెనుకబడిన వారు కోసం (హెచ్.హెచ్.హెచ్ ఫౌండేషన్)ఆధ్వర్యంలో 10వతరగతి అపైన చదువులు చదివిన వారికి ఉచిత ఉద్యోగ నైపుణ్య శిక్షణగా, హాటల్ మేనేజమెంట్ కోర్సు,కంప్యూటర్ శిక్షణ స్కిల్స్, కోర్సు, స్పోకెన్ ఇంగ్లీష్, ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది .10 తరగతి ఆపై అర్హత 18 నుండి 30 సం వయస్సులోపు వున్న యువతీ యువకులకు ఎవరైనా దీనికి అర్హులు. శిక్షణ కాలం 45రోజుల కోర్సు అనంతరం. సర్టిఫికేట్ తో పాటు,100!! ఉద్యోగా అవకాశాలు కల్పిస్తున్న సంస్థ .ఈ శిక్షణాశిబిరం.కాజిపేట్,ఫాతిమానగర్,పాస్టల్ సెంటర్ నందు గత 2 సంవత్సరాలుగా దాదాపు 300 మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు వరంగల్, హైదరాబాద్ నగరంలో ఇప్పించాము.ఆసక్తి గలవారు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా,కోరుతున్నాము, త్వరలోనే నూతన బ్యాచ్ ప్రారంభం కాబోతున్నది.ఆసక్తి గల నిరుద్యోగ,యువతి,యువకులు,ఫోన్ నెంబర్,7093623193 సంప్రదించగలరు.సంస్థ శిక్షకులు ఆర్.స్రవంతి ఈ క్రింది నెంబర్లో సంప్రదించాలని వారు కోరారు.




## ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు బిర్సా ముండా

*ప్రభాతవార్త సుబేదారి*




హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిర్సా ముండా గారి 150వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ,"బిర్సా ముండా గారు ఆదివాసీ సమాజ హక్కుల కోసం పోరాడిన మహావీరుడు. ఆయన ఆశయాలు, ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ శాశ్వత ప్రేరణ. సమాజంలో చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకూ బిర్సా ముండా గారి ఆలోచనలు మనకు మార్గదర్శకం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోశీగి మోర్చా రాష్ట్ర నాయకులు నాను నాయక్ గారు, శీది మోర్చా జిల్లా అధ్యక్షులు సంద్ర మధు గారు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు అరణ్య రెడ్డి గారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాసం కరుణ గారు, డివిజన్ అధ్యక్షులు ఆడేపు రాజు గారు, ఉడుతల మురళి గారు, జితేందర్ గారు, రఘుపతి గారు, కస్తూరి నవీన్ గారు ఇతర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*పరకాల నవంబర్ 15 ప్రభాత వార్త*



)తమతో కలిసి చదువుకున్న స్నేహితుని కుటుంబానికి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు 5 వేల రూపాయల ఆర్థిక సాయం శనివారం అందించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పరకాల పట్టణానికి చెందిన తమ మిత్రుడు సుధమల్ల శ్రీనివాస్ మరణించాడు. శ్రీనివాస్ దశదినకర్మకు మిత్రుడు హాజరై తమ ఆత్మీయ స్నేహితునికి ఘన నివాళులు అర్పించారు. భవిష్యత్తులో ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే తెలియపరచాలని భరోసా కల్పించారు. స్నేహితుని కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచి అందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, శ్రీను, అశోక్,కోడె పాక భాస్కర్, జన్ను రాజయ్య, సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణికులకు శుభవార్త

**రేపటినుండి తిరుపతి శ్రీశైలంకు ఏసీ రాజధాని బస్సు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :అత్యంత పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రాలు తిరుపతి మరియు శ్రీశైలం లకు హనుమకొండ నుండి తేదీ 17 నవంబర్ 2025 నుండి ప్రతిరోజు ఏసీ రాజధాని బస్సులు టీ జి ఎస్ ఆర్ టి సి వరంగల్ 1 డిపో నుండి ప్రారంభం కానున్నాయి అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ నుండి శ్రీశైలం కు 09:00గంటలకు బయలుదేరి 18:00గంటలకు చేరుకుంటుంది. హనుమకొండ నుండి శ్రీశైలంకి టికెట్ చార్జి 1050 రూపాయలు , ఎల్ బి నగర్ నుండి శ్రీశైలం వరకు 680 రూపాయలు టికెట్ ఛార్జ్ ఉంటుంది. అలాగే హనుమకొండ నుండి తిరుపతికి ఉదయం 8 గంటల 40 నిమిషాలకు గంటలకు బయలుదేరి రాత్రి 11 గంటల 10 నిమిషాలకు గంటలకు చేరుకుంటుంది. హనుమకొండ నుండి తిరుపతికి టికెట్ చార్జి 1720 రూపాయలు, హైదరాబాదు నుండి తిరుపతికి 1240 రూపాయలు టికెట్ చార్జి. ఈ అవకాశాన్ని ప్రయాణికులందరూ సద్వినియోగం చేసుకొని సురక్షి తముగా సుఖవంతముగా శుభప్రదముగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి ఆ దేవ,దేవుల్లను దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి రాగలరని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రజలను, ప్రయాణికులను కోరారు.

### శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు,

# సూర్యాపేట జిల్లాకు బి.యన్.రెడ్డి పేరు పెట్టాలి

**19న జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి.**

**ఎంసిపిఐ( యు) కరపత్రం విడుదల**

గీసు గొండ ప్రభాతవార్త.




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ అమరజీవి “కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి “పేరును ఖీశ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు, అలాగేఖీ సూర్యాపేట జిల్లాకుఖీ నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 19న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఎం సి పి ఐ (యు) పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని గీసుకొండ మండలం ఓంకార్ నగర్ కాలనీలో“ కరపత్రం“ విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎం సి పి ఐ (యు ) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి మాట్లాడుతూ ఆనాడు నల్గొండ జిల్లాలో సాగునీరు,తాగునీరు సమస్య జటిలంగా ఉందని ప్రజలు నిత్యం కరువు కాటకాలతో ఆకలి చావులతో అల్లాడుతున్న సమయంలో తుంగతుర్తి,సూర్యాపేట,కోదాడ ప్రాంతాల తో పాటు ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఎగువ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో 1996వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి అట్టి పనులు పూర్తి చేసేందుకు అనేక పోరాటాలు చేసిన బియన్ రెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు, సూర్యాపేట జిల్లాకు వారి పేరు పెట్టి జిల్లా ప్రజల గుండెల్లో ఉన్న ఆకాంక్షలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల సూర్యాపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి “సంతాప సభలో “నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేస్తామని ప్రకటించడం శోచనీయమని అన్నారు. దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా ఈ జిల్లాకు అనేక పోరాటాలు చేసిన బి.యన్.రెడ్డి పేరును పెట్టాలని సూచించారు.అది మరిచిపోయి దామోదర్ రెడ్డి పేరు ముఖ్యమంత్రి ప్రకటించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునః పరిశీలించి బి.ఎన్.రెడ్డి పేరు ప్రజలలో చిరస్థాయిగా నిలిచే విధంగా ఆయన పోరాటం ఎప్పటికీ గుర్తుండే విధంగా ఆయన పేరును సూర్యాపేట జిల్లాకు అదేవిధంగా శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు పెట్టాలని ఎంసిపిఐ (యు) గీసుకొండ మండల పార్టీ ఈ కరపత్ర విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కార్యదర్శి ఖీకనకం సంధ్యఖీ సహాయ కార్యదర్శి ఖీగూడ సురేష్ ఖీడివిజన్ కమిటీ సభ్యులు బండి బుచ్చన్న, సోమిరెడ్డి రవి,అల్లి ఉపేందర్, లక్కాకుల మల్లయ్య పాల్గొన్నారు.

## ఫామ్‌ఫండ్‌తో భూగర్భ జలాలు పెంపొందుతాయి

**-దిగుబడి వచ్చే సాగులు పంపిణి చేయాలి**

**-కూరగాయల పంటలు సాగు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త



ఫామ్‌ఫండ్స్‌తో భూగర్భజలాలు పెంపొందుతాయని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని తొగర్రాయిలో బండారి రవి ఫామ్‌ఫండ్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఫామ్‌ఫండ్స్ తీస్తే నీరు నిల్వ ఉంటుంది. పంట సాగు చేసుకోవచ్చని అన్నారు. నీరును వృదా చేయకుండా ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు తీసుకోవాలన్నారు. రైతులు కాలాలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు పొందాలన్నారు. తక్కువ సమయంలో వచ్చే పంటలు కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసుకోవాలన్నారు.వర్షాలు వస్తాయి రైతులు ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు వ్యవసాయ సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శివాణి, ఎంపిడీవో డా.అరుందతి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, ఆర్ఐ రాంబాబు, ఏపీవో శ్రీనివాస్, అనురాధ, ఈసీ రాజు, సీఏలు సమ్మయ్య, భద్రునాయక్, పంచాయతీ కార్యదర్శి వాణి, క్లస్టర్ టీఏలు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిర్సాముండా జయంతి ఉత్సవాలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఆదివాసి వీరుడు భగవాన్ బిర్సాముండా 150జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మురళినాయక్ ఆధ్వర్యంలో బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ మాట్లాడుతూ 19వ శతాబ్ధంలో బ్రిటిష్ మిషనరీలు ఆక్రమించుకున్న భూములను తిరిగి అప్పగించాలని పోరాటాలు ప్రారంభించాడన్నారు. బిర్సాముండా పోరాటాలకు స్ఫూర్తిగా భారత పార్లమెంట్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. ఆయన పుట్టినరోజు జన జాతీయ గౌరవ దివాస్‌గా ప్రకటించారని అన్నారు. పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, నీరుటి లక్ష్మినారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, సుధాకర్‌నాయక్, రాముునాయక్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

గార్ల,నవంబర్15,ప్రభాతవార్త:

కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. శనివారం మండలంలోని మద్దివంచ గ్రామంలో మాగం లోకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 21న గార్లకి వచ్చే బస్సు జాతను జయప్రదం చేయాలన్నారు. భారతగడ్డపై సిపిఐ వందేళ్లుగా స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించి సంస్థానాల విలీన పోరాటాల్లో లక్షలాది ఏకరాల భూమిని పేదలకు పంచిన ఘనచరిత్ర సిపిఐకు ఉందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లా వేధికగా జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, శ్రీనివాస్, రమేష్, కృష్ణమూర్తి, జనార్ధన్, రమేష్, నాగేష్, నాగరాజు, సత్యం, సక్కు, బిచ్చా, పిచ్చయ్య, లాలు, వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## నీటి గుంటతో భీమదేవరపల్లి క్రాస్

భీమదేవరపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త:



భీమదేవరపల్లి క్రాస్ నీటిగుంటతో చెరువును తలపిస్తుంది. ఇటీవల మెంతా తుఫాన్ ప్రభావంతో అధిక నీరు చేరి నీటి గుంట చెరువును తలపిస్తున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. నిత్యం మండల కేంద్రానికి అధికారులు, మండల ప్రజలు , మహిళలు ,వృద్ధులు, సమస్యల పరిష్కారానికి రావడం, వాహనాలు నీటి గుంటలో పడే ప్రమాదం ఉన్న, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అధికారులు పట్టింపు లేకుండా ఉండటం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం అయ్యేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పరామర్శించిన అలిగి రెడ్డి

భీమదేవరపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో మృతుల కుటుంబాలను ఎం సి ఆర్ సి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. శనివారం రోజున ముల్కనూర్ లోని సాంబశివ దేవాలయ పురోహితుడు మధు శర్మ అనారోగ్యంతో మరణించగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో హఠాత్ మరణంచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రజక సంఘ నాయకుడు ఎం సి ఆర్ సి సభ్యుడు గుడికందుల సమ్మయ్య మరణించడంతో చిత్రపటానికి పూలమాలవేసిమృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, రజక సంఘం అధ్యక్షులు గుడికందుల శంకరయ్య, గుడికందుల సంపత్,మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, అలిగిరెడ్డి రాజిరెడ్డి, ఎదులాపురం తిరుపతి,కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, పెద్దపుర్తి రంజిత్ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు గుడికందుల రమేష్, గుడికందుల వెంకట్, రజక సంఘ నాయకులు గుడి కందుల కుమారస్వామి, గుడికందుల మోహన్, ఎం సి ఆర్ సి డైరెక్టర్ ఘన బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షునిగా రామన్న

నర్సింహులపేట నవంబర్ 15 ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కిరాణా వర్తక ఫంక్షన్ హాల్లో కల్లు గీత కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ సమావేశం శనివారం రోజున జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యంవి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.వీరి ఆధ్వర్యంలో జిల్లా కల్లుగీత కార్మిక సంఘ నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షునిగా దోనికెన రామన్న నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా నూతన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దొనికెన రామన్న మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం హక్కుల సాధన కోసం పోరాడతానని,గీతా కార్మికుల ఐక్యత కోసం కృషి చేస్తా నన్నారు.ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు గునిగంటి మోహన్,నర్సింహులపేట కార్యదర్శి చిర్ర సతీష్ గౌడ్,లింగన్న,కుల అధ్యక్షులు దొనికెనజంపన్న, దయాకర్, సీతారాములు,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరో ఆరునెలల్లో ఉప ఎన్నిక తథ్యం..!

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**

**రఘునాథపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :**

రానున్న మరో ఆరునెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక తథ్యం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జోష్యం చెప్పారు. శనివారం మండలకేంద్రంలోని వై.కుమార్‌గౌడ్ స్వగ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ కుయుక్తులతో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎత్తులు జిత్తులు వేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకున్నారన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్లో 110 స్థానాలలో తిరిగి ప్రచారం చేస్తే 6స్థానాలు గెలిచారని దీంతో ప్రజల్లో కాంగ్రెస్‌పై ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుందన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లుకూల్చి సంపన్నవర్గాల ఇండ్లు కూల్చకపోవడం వారి పనివిధానానికి నిదర్శనం అన్నారు. అలాగే వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. రైతులు పండించిన వరి, పత్తి పంటలను తడి పేరుతో ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, అదేవిధంగా పంట నష్ట అంచనా వేయలేదని ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి గింజలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, స్టేషన్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బే షరతుగా రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. కడియం శ్రీహరి టీఆర్ఎస్ జెండాతో గెలిచి సిగ్గులేకుండా మెడలో కాంగ్రెస్ కండువాను కప్పుకొని తిరగడం సిగ్గుచేటు అన్నారు. కడియం శ్రీహరి స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసేసామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తాను డిప్యూటీ సీఎం గా ఉన్న సమయంలోనే రూ.148కోట్లతో స్టేషన్‌ఘన్పూర్ నుండి నవపేట్‌కు వెళ్లేందుకు కెనాల్ పనులు చేపట్టామని దీనిని కడియం చేసినట్టుగా చెప్పుకోవడం సరికాదన్నారు. నియోజక వర్గంలో 250కోట్లతో యంగ్ ఇండియా స్కూలు నిర్మించేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ఇప్పటివరకు కడియం శ్రీహరి దానిని పట్టించుకోలేదన్నారు. కడియం శ్రీహరి కాంట్రాక్టు పనులపై శ్రద్ధను కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, పెన్షన్లపై చూపడం లేదా అన్నారు. కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రంను విడుదల చేయాలని లేనిపక్షంలో గ్రామాల్లో తిరగకుండా అడ్డుకునేందుకు టిఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్చార్జి వై.కుమార్‌గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మున్సిపల్ విజయ్, యూత్ మండలఅధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, జిల్లా నాయకులు గూడ కిరణ్, మండల నాయకులు ముఖ్య పరశురాములు, కొయ్యాడ స్వామి, ముప్పిడి సాంబ, పరశురాములు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, నునావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్‌బుకింగ్ చేసుకోవద్దు

**- జిన్నింగ్ మిల్లులకు రాకూడదు**

**- 17వ తేదీనుంచి పత్తికొనుగోళ్లు నిలిపివేత**

**జనగామ టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :**

సీసీఐ పత్తికొనుగోలు వారు అనుసరిస్తున్న విధానాల పేరిట తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారు ఇచ్చిన పిలుపుమేరకు జనగామ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల వారు ఈనెల 17(సోమవారం) నుంచి అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ పత్తికొనుగోళ్లతోపాటు ప్రైవేటు కొనుగోళ్లకూడా నిలిపివేస్తామని తెలియచేస్తూ వినతిపత్రం అందచేసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈసందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ సీసీఐ వారు ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4 విధానాల పేరిట జిన్నింగ్ మిల్లులను, స్లాట్ బుకింగ్ పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నందున తక్షణమే ఆయా విధానాలను ఎత్తివేసి అన్ని జిన్నింగ్ మిల్లులను ఒకేవిధానం కిందకు తీసుకరావాలని, స్లాట్‌బుకింగ్ విధానం ఎత్తివేయాలని విజ్ఞప్తిచేస్తూ తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్‌వారు పలుమార్లు వినతిపత్రాలు అందచేసినా నేటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అందుకుగాను వారు ఇచ్చినటువంటి పిలుపుమేరకు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల వారు ఈనెల 17నుంచి అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ పత్తికొనుగోళ్లతోపాటు ప్రైవేటు కొనుగోళ్లకూడా నిలిపివేయనున్నట్లు తెలిపారన్నారు. రైతులు ఈవిషయం గమనించి ఎవరూ కూడా పత్తిని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల వద్దకు తీసుకరాకూడదని, అలాగే కపాస్ కిసాన్ మొబైల్‌యాప్‌లో స్లాట్‌బుకింగ్ కూడా చేసుకోవద్దని, ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నటువంటి రైతులు కూడా పత్తి అమ్మకానికి జిన్నింగ్ మిల్లుల వద్దకు రాకూడదని రైతులకు మార్కెట్‌కమిటీ చైర్మన్ శివరాజ్‌యాదవ్ విజ్ఞప్తిచేశారు. తిరిగి కొనుగోళ్లు ప్రారంభమైన వెంటనే సోషల్‌మీడియా ద్వారా రైతులకు సమాచారం ఇస్తామని, రైతులు సహకరించాలని ఆయన ప్రకటన ద్వారా కోరారు.



## బీహార్ ప్రజలకు మోడీపై నమ్మకం

**బచ్చన్నపేట, నవంబరు 15 ప్రభాతవార్త :**



బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 205ఎన్డీఏ గెలుపొందడం హర్షనీయమని బచ్చన్నపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా బీజేపీపార్టీ నరేంద్రమోడీ పాలనకు సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు తెలిపారు. భారతదేశం సురక్షితంగా, ప్రజలను గర్వంగా ఉండే విధంగా ధైర్యాన్ని నింపుతున్న బీజేపీ పార్టీయె కావాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. నిరంతరంగా బీజేపీపాలన కొనసాగితేనే ప్రజలకు ఆత్మస్థైర్యం మరింత పెరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు గతంలోనే మొగ్గుచూపారని, భీహార్ ఎన్నికల ఫలితాలతో మరింత ప్రజలు పార్టీకి దగ్గరకానున్నట్లు వెల్లడించారు. దేశాన్ని సురక్షితంగా ఉంచే దిశగా ప్రధాని నరేంద్రమోడీ పనిచేస్తున్నారని ఆయనకు సంపూర్ణ మద్దతును మనమంతా అందించాలని కోరారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం

**బచ్చన్నపేట, నవంబరు 15 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీ, కాంగ్రెస్‌పార్టీ మండలఇంచార్జ్ బండకింది హరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిడి విద్యనాథ్, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డిలు అన్నారు. శనివారం మండలకేంద్రంలో సిద్దేశ్వరస్వామి దేవస్థానం డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లాలసత్యనారాయణ కూతురు వివాహానికి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, బందారం క్రాంతి, ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, కిసాన్ కాంగ్రెస్ చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్‌రెడ్డి, పెనువెల్లి వెంకన్న, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, నీలా రమేష్, పస్తం పోచయ్య, గంగరబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## పాఠశాల ముందే నిలిచిన మురుగునీరు

**- దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**- పట్టించుకోని అధికారులు**

**బచ్చన్నపేట, నవంబరు 15 ప్రభాతవార్త :**



పాఠశాల ముందే మురుగు నీరు నిల్వతో దుర్గంధం వెదజల్లుతుందని దీంతో మోడల్ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని బచ్చన్నపేట 2వ వార్డు డ్రెయినేజీ మోడల్ పాఠశాల ప్రహరీగోడ ఉండడంతో మొన్నటి వర్షాలకు ప్రహరిగోడ కూలిపోవడంతో 2వ వార్డుకు సంబంధించిన డ్రెయినేజీ మురుగు నీరు వచ్చి మోడల్ పాఠశాల ఆవరణలో నిలిచి దుర్గంధం వెదజల్లుతుండడంతో విద్యార్థులు ఇబ్బందుల నడుమ చదువులు అలాగే కొనసాగిస్తున్నారు. మురుగు కాలువ నీరు నిల్వతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా మురుగు నీటీలో పట్టపగలే దోమల బెడద ఎక్కువగా ఉంటుందని విద్యార్థులు వాపోతున్నారు. దోమలు కుట్టడంవల్ల జ్వరాల బారినపడి అనారోగ్యంతో బాధపడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులుకానీ, విద్యశాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**రఘునాథపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :**

రఘునాథ పల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల బాలరాజు ఇటీవల ప్రమాదవ శాత్తూ గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉండగా శనివారం స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్య పరమైన సలహాలు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మండల కన్వీనర్ మూసిపట్లవిజయ్, యూత్ రాష్ట్ర నాయకులు గూడ కిరణ్, ముక్క పర్శరాములు, కొయ్యడ స్వామి, జీడికంటే శ్రీనివాస్, దుబ్బాక హరీష్, ఉడుగలా భాగ్య, పోరెడ్డి మహేందర్‌రెడ్డి, నునవత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల వ్యవస్థను నీరుగారుస్తున్న మోడీ ప్రభుత్వం

**-స్థానిక సమస్యలపై పోరాటాలు చేపట్టాలి**

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన ఎన్నికల వ్యవస్థను నీరుగార్చి తమకు అనుకూలంగా మార్చుకొని అధికారమే పరమావధిగా మోడీ ప్రభుత్వం పనిచేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సదస్సును జిల్లా నాయకుడు కుసుంబ బాబురావు అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉన్నట్లు స్పష్టంగా కనబడుతున్నదని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో 65 లక్షల ఓటర్లను తొలగించి అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ ను తమ కనుకూలంగా తయారు చేసుకొని తక్కువ ఓటింగ్ పొందినప్పటికీ ఎక్కువ సీట్లు గెలిచినట్లు ప్రకటించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమన్నారు. ఒకే దేశం ఒకే పార్టీ ఒకే మతం అనే విధానంతో రాజ్యాంగం కల్పించిన లౌకిక భావాలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఈ క్రమంలో ఏ రకంగా నైనా అధికారాన్ని తమ కబంధహస్తాల్లో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనబడుతున్నదని అంతే తప్ప దేశంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని పైగా అందరికీ చెందాల్సిన సంపదలను పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రజలపై భారాలు వేస్తూ దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయిస్తూ వినాశనకర విధానాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రష్యన్ విప్లవం ఎంతో స్ఫూర్తిదాయకం ప్రపంచ చరిత్రలో రష్యన్ అక్టోబర్ విప్లవం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం చూపిందని సమ సమాజానికి సోషలిజానికి బాటలు వేసిందని అదే దారిలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) ఆధ్వర్యంలో ఎంసిపిఐ(యు), ఆర్ఎంపిఐ ఇతర కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం అవుతున్నాయని సిపిఎం సిపిఐ పార్టీలు సైతం బూర్జువా భూస్వామ్య పెట్టుబడుదారి పార్టీలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయని ఏర్పాటు చేసేందుకు కలిసి రావాలని కోరారు. స్థానికంగా రైతులు కార్మికులు ఇతర ప్రజానికం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలు నిర్వహించి పరిష్కారానికి దారి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కలకొట్ల యాదగిరి, మహమ్మద్ మసూక్, దామ సాంబయ్య, మహమ్మద్ అల్లి సాహెబ్, జన్ను రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




## సర్వాపురం పద్మశాలి సంఘానికి గేటు వితరణ

నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



నర్సంపేట సర్వాపురం పద్మశాలి సంఘానికి మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్ గేటును వితరణ చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం సర్వపురం అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో కార్యవర్గంతో పాటు సంఘం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పెండెం శివానంద్ మాట్లాడుతూ సర్వాపురం పద్మశాలి సంఘం సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఐక్యమత్యంతో ఉంటే ఎటువంటి విజయాలనైన సాధించవచ్చని సర్వాపురం పద్మశాలి సంఘం నిరూపించిందని అన్నారు. పొదుపు సంఘం, చిట్టి ల ద్వారా సర్వాపురం పద్మశాలి సంఘం లాభాల బాటలో నడుస్తున్నందుకు అధ్యక్షులు కూచన రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో సర్వాపురం పద్మశాలి సంఘం ముందుందని సర్వపురం అధ్యక్షులు కూచన రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నే సుభాష్, జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కూచన రాజు, బిట్ల మనోహర్, తక్కలపల్లి సోమేశ్వర్, సామల కొమరయ్య, ఎల్లేశం, నరేందర్, వేణు, బండారి నాగరాజు, సామల రాంశ, కుసుమ శంకర్, అందే వెంకటేశ్వర్లు మాచర్ల రమేష్, కుసుమ కుమారస్వామి, కన్న గణేష్, శ్రీనివాస్, విద్యాసాగర్ తో పాటు సర్వాపురం పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నెక్కొండలో వరుస చోరీలకు తెర

**-ఎస్సై మహేందర్**


నెక్కొండ, నవంబర్ 15, ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని తోపనపల్లి, బొల్లికొండ గ్రామాల్లో కొంతకాలంగా వరుసగా జరుగుతున్న చోరీలతో ప్రజల్లో నెలకొన్న భయాందోళనకు పోలీసు అధికారులు చెక్ పెట్టారు. చోరీలకు పాల్పడి పరారీలో ఉన్న నేరస్తుడు బానోతు అజయ్ కుమార్‌ను నెక్కొండ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుండి మొత్తం 28 తులాల వెండి, ఒక తులం బంగారంను పోలీసులు రికవరీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా అజయ్ కుమార్‌పై గతంలో కూడా పలు కేసులు నమోదైనట్లు సమాచారం లభించింది. అనంతరం వరుస చోరీలకు పాల్పడుతున్న అజయ్ కుమార్‌ను మహబూబాబాద్ జైలుకి తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. అయన వెంట హెడ్ కానిస్టేబుల్ అక్బర్, రమేష్, క్రాంతి సిబ్బంది పాల్గొన్నారు.

## జయముఖిలో జనజాతీయ గౌరవ్ దివాస్

చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్‌లో జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆర్ట్, ఎలోక్యూషన్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు ప్రత్యేక ప్రశంస పత్రాలు అందించారు. ప్రిన్సిపాల్ డా. వి. జనకి విజేతలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు జాతి సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. సందీప్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. ఇటువంటి కార్యకలాపాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.

## వరి కోత యంత్రాల కోసం రైతుల ఎదురుచూపు

చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



ఖరీఫ్‌లో సాగు చేసిన వరిపంట చేతికందడంతో రైతన్నలు వరి కోత యంత్రాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది సాగు చేసిన పంటలు పత్తి, మొక్కజొన్న తదితర పంటలు అధిక వర్షాల మూలంగా తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో రైతులు వరి పంటపేన్నే ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం మండలంలో వరి సాగు ఎక్కువ ఉన్నందున పంట చేతికందే దశకు చేరుకుంది. పక్షం రోజుల క్రిందటే వరికోత పనులు చేపట్టాల్సి ఉండగా గత నెలలో కురిసిన భారీ వర్షాలు కురిసాయి. దీంతో చేతికందిన వరి పంట పలు చోట్ల దెబ్బతినగా నేలకొరిగి పోయిందది. పంట పొలాల్లో ఇంకా నీళ్లే ఉండటంతో కోసేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాగా గత పది రోజుల నుండి వర్షాలు లేకపోవడంతో రైతులు వరి కోత పనులకు సిద్ధమయ్యారు. సాగైన పంటంతా ఒకేసారి రావడంతో కోసేందుకు రైతులు సిద్ధమయ్యారు. వరి కోత యంత్రాలు ఇంకా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు వరి కోయించాలని రైతులు పడిగాపులు కాస్తున్నారు. దీనికి తోడు అకాల వర్షాలు కాని అల్పపీడనం కాని వచ్చిందంటే ఆశలు అడియాశలయ్యే పరిస్థితి ఉందనంటున్నారు. అన్ని అనుకూలిస్తే నెలలోపే వరి పనులు పూర్తయితాయని రైతులు అంటున్నారు.

## చిన్నారులకు నాయకుల ఆశీర్వాదం

చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో చిన్నారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశీర్వదించారు. కాలనీకి చెందిన యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సౌరబ్ రసజ్ఞ సాంబరాజు దంపతుల కుమార్తె లిఖిత మొదటి జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, గ్రామ అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి, పులిశెరు రాజేందర్, బాణోత్ వీరన్న నాయక్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మగ్గిడి సాంబయ్య, గుగులోత్ నాని, బాలక్రిష్ణ, బాలు నాయక్, రవి నాయక్, కాలేపక ఎల్లస్వామి, హరీష్, దాసరి రాజు, మంచాల గణేష్, కారు రమేష్, మంచాల హరినాథ్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్


నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ధనలక్ష్మి సిరి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణకుమార్, ఏఈవో అశోక్, తాజా మాజీ ఎంపీటీసీ చీకటి స్వరూప ఒదయ్య గౌడ్, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ఇస్లావతు గోపి నాయక్, మాజీ సర్పంచ్ కుంసోతు సారయ్య, మాజీ ఎంపీటీసీ అర్షణ పెల్లి వెంకటేశ్వరరావు, ముగ్ధంపురం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది అర్షణ పెల్లి ప్రభాకర్ రావు, అర్షణ పెల్లి ప్రభాకర్ రావు, అర్షణ పెల్లి వెంకటేశ్వరరావు, అర్షణ పెల్లి రవీందర్రావు, చల్ల మల్లారెడ్డి, సంధి సాంబారెడ్డి, కరిమిండ్ల రవీందర్ రావు, బైరగోని సత్య రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, నవంబర్ 15, ప్రభాతవార్త



గీసుకొండ పీఎస్ఆర్ గార్డెన్స్ లో నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన ముడీదని సాంబయ్య కూతురు వివాహానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, సాంబయ్య, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో డిల్లిని విజయవంతం చేయాలి : మాలమహానాడు

## ఛలో డిల్లి కరపత్రావిష్కరణ

**నెల్లికుదురు,నవంబర్ 15, ప్రభాతవార్త**



మాలల రాజ్యాంగ హక్కుల సాధనకోసం డిల్లిలో చేపట్టిన మాలల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ పిలుపునిచ్చారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని రావిరాల గ్రామంలో మాలమహానాడు జిల్లా ఇంచార్జీ చిట్టిమల్ల సమ్మయ్య,మండల అద్యక్షులు కారేం ప్రశాంత్‌తో పాటు పలువురు మాలమహానాడు బాద్యులతో కలిసి హాలో మాల ఛలో డిల్లి కరపత్రావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత పార్లమెంట్‌కు డా.బిఆర్ అంబేద్కర్ పేరుపెట్టాలని, అసంఖ్యబద్దంగా చేసిన ఎస్సీ వర్గీకరణను రద్దుచేసి ఎస్సీ రిజర్వేషన్‌ను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రావిరాల గ్రామశాఖ అద్యక్షులు ఆరే ఐలయ్య,ఆరే రమేష్,దాసరి యాకయ్య,జెగటి ఐలయ్య,మెరుగు వెంకన్న,పబ్బ సూర్యప్రకాష్, మండలి సతీష్,మండలి హరీష్ ,ఉపేంద్ర,సుజాత,ఉమ,శోభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు వ్యక్తి మృతి

**కేసముద్రం 15 నవంబర్ ప్రభాతవార్త**



బ్రతుకు దెరువుకోసం కూలీ పనికి వచ్చిన చోటే అనంత లోకాలు వెళ్లిన ఘటన.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. గ్రామంలోని శ్రీ సాయి బాలాజీ క్వారీలో.. కంప్రెషర్ వర్క్ చేసే గుంజ రాములు(70).. శనివారం మృత్యువాత పడ్డాడు. పనిలో భాగంగా.. కంప్రెషర్ వర్క్ చేస్తుండగా.. ట్రాక్టర్ కిందపడి దురదృష్టవశాత్తు మరణించారు. నల్గొండ జిల్లా మోత్కూరు మండలం అడ్డగూడురు గ్రామానికి చెందిన రాములు గత పదేళ్లుగా శ్రీ సాయి బాలాజీ క్వారీలో పని చేస్తున్నాడు.అందులో భాగంగానే శనివారం శ్రీ సాయి బాలాజీ క్వారీలో గ్రానైట్‌కి కంప్రెషర్ వర్క్ చేసే క్రమంలో శనివారం సాయంత్రం ట్రాక్టర్ కింద పడి ప్రాణాలు విడిచాడు. దీంతో.. మృతుడి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. యాజమాన్యం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నటువంటి రాములు.. మృతి చెందడం తీవ్ర శోకాన్ని నింపింది. మృతుడికి ఇద్దరు భార్యలు కాగా.. నలుగురు పిల్లలు ఉన్నట్టుగా తెలుస్తోంది.

# ఫార్మసి ఎన్ఎస్ఎస్ విద్యార్థి అజయ్‌కి అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 15 ప్రభాతవార్త :**




జాతీయస్థాయి అడ్వెంచర్ ఎన్ఎస్ఎస్ క్యాంపుకు కేయూ ఫార్మసీ కళాశాల విద్యార్థి ఈరగాని అజయ్ ఎంపికైనందుకు ఫార్మసీ కళాశాల డీన్ ఆచార్య గాదె సమ్మయ్య ప్రిన్సిపల్ ఆచార్య కృష్ణవేణి అభినందనలు తెలియజేశారు. అజయ్ హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరగబోయే జాతీయస్థాయి అడ్వెంచర్ క్యాంపులో పాలగొంటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కృష్ణవేణి, ఫార్మసీ డీన్ ఆచార్య సమ్మయ్య మాట్లాడుతూ కళాశాల పేరును ఉన్నత స్థానంలో ఉంచాలని మిగిలిన వాలంటరీలకు ఆదర్శంగా ఉండి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, శశిధర్ పాల్గొని అజయ్‌ని అభినందించారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో భగవాన్ బీర్సాముండా జయంతి వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 15 ప్రభాతవార్త :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో శనివారం భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరచరిత్రలో గాంధీజీ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు వంటి మాహనియుల కోవకు చెందిన ఆదివాసి వీరుడు భగవాన్ బీర్సా ముండా 1875, నవంబర్ 15న జార్ఖండ్లోని వులిహాటు గ్రామంలో జన్మించిన ఆయన కేవలం 25ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వారి వ్యతిరేక పోరాటంలో తుదిశ్వాస విడిచారన్నారు. బ్రిటిష్ పాలకులు సైనిక దౌర్జన్యంతో తప్పుడు ప్రచారంతో గిరిజన సమాజాన్ని బలహీనపరచడానికి ప్రయత్నించిన తరుణంలో యువకుడిగా బీర్సా ముండా ఈ దోపిడిని త్వరగా గ్రహించి మన దేవుడు ప్రకృతిలో ఉన్నాడు మన భూమి మన తల్లి దాన్ని ఎవరు దోచుకోలేరని ప్రచారం ప్రారంభించి గిరిజన హృదయాల్లో విప్లవాన్ని రగిలించి ఆదివాసి హక్కులకోసం విప్లవం చేశారన్నారు. బీర్సా ముండా జయంతి ప్రాముఖ్యతను గుర్తించిన భారత ప్రభుత్వం 2021లో ఆయన జయంతిని జనజాతి గౌరవదినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆదివాసి ఆత్మగౌరవ పతాక బీర్సా ముండా స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చు కోవాలన్నారు. వరంగల్ మహానగర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆగపాటి రాజకుమార్, యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ నిమ్మల రాజేష్, యూనివర్సిటీ సెక్రెటరీ మేకల జ్ఞానేశ్వర్, సంయుక్త కార్యదర్శి హరికృష్ణ, పూర్వ అధ్యక్షులు మెరుగు సాయికుమార్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 15 ప్రభాతవార్త :**



డెమొక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పుల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలు కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలు కూడా చాలా రోజులు బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు పూర్తిస్థాయిలో సిలబస్ పూర్తికాలేదు కాబట్టి పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు. శశిధర్, అభినయ్, కార్తీక్ పాల్గొన్నారు.

# 17 నుంచి సీసీఐ,మార్కెట్ యార్డు కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఈ నెల 17 నుంచి జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీఐ మరియు ప్రైవేట్ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేటు కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. ఆ సీసీఐ కు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, నవంబర్ 15 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ వినాయక మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. వైద్యుల సలహా మేరకు మందులను వాడాలని తెలిపారు. అనంతరం ఆర్.ఎం.పి, పిఎంపీల జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ ను ఈ సందర్భంగా సన్మానించారు. మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మెడికల్ షాప్ యజమాని కిషన్ రావు, కాంగ్రెస్ నాయకులు చిలుకల రాజ కొమురయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమోళి, మార్కండేయ, ఆకుల ఆది రెడ్డి, బుర్ర కర్ణాకర్, బుర్ర మల్లేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ఆక్రోశ సభకు తరలి వెళ్లిన నాయకులు

**చిట్యాల, నవంబర్ 15 ప్రభాతవార్త :**



కామారెడ్డిలో నిర్వహిస్తున్న బిసి ఆక్రోష సభకు బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చిట్యాల మండల జేఏసీ కన్వీనర్ శీలపాక నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్స్ కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 78 ఏళ్లుగా దేశ జనాభాలో బీసీలు మెజార్టీ సంఖ్యలో ఉన్నారని చెప్పారు. సరియైన రిజర్వేషన్లు అందక రాజకీయ ,ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 130 కులాల బీసీ సమూహంలో రెండు కోట్ల 40 లక్షల జనాభా ఉన్నట్లు చెప్పారు. వారు 29 శాతం మాత్రమే రిజర్వేషన్లను పొందుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ మండల నాయకులు పుల్ల అశోక్, మట్టేవాడ కుమార్, పుల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా ఆశయాలే స్ఫూర్తిగా పని చెయ్యాలి

**బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 15.**



స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా (బిర్సా భగవాన్)150వ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసి విభాగం అధ్యక్షులు,ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలానికి చెందిన ఆదివాసి గిరిజన కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయమే లోక్‌అదాలత్ ధ్యేయం

**-జిల్లా జడ్జి అబ్దుల్‌రఫి**




**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** సత్వర న్యాయమే ప్రత్యేక లోక్‌అదాలత్ ధ్యేయమని జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన లోక్‌అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రత్యేక లోక్‌అదాలత్‌లో కోర్టులలో అపరిష్కృతంగా ఉన్న కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకున్నట్లైతే కోర్టు ఫీజులు కట్టాల్సిన అవసరం లేదని, ఇదివరకే చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి చెల్లిస్తారన్నారు. ప్రత్యేక లోక్‌అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారం దిశగా కృషి చేసిన పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శాలినిషాకేల్లి మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రయోజనాలను తెలుసుకొని వినియోగించు కోవడంలో జిల్లా ప్రజలు సఫలీకృతులైయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ స్వాతిమురారి, కృష్ణతేజ్, నగేష్‌కుమార్, సిద్ధార్థ, డిఎస్పి తిరుపతిరావు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

**మహబూబాబాద్ టౌన్,నవంబర్15,ప్రభాతవార్త:**



గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో శనివారం డిపిఆర్‌వో పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉందని, మంచి వ్యక్తిత్వం పుస్తకాల ద్వారా మాత్రమే ఏర్పడుతుందని బాల్యం నుండే చదువుతో పాటు పుస్తక పఠనం పట్ల పిల్లల్లోఆసక్తి పెంచితేనే విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని, పోటీ పరీక్షల్లో విజయం సాదించడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.విజేందర్, రవి, వీరేందర్, భూలక్ష్మి, యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు ముఖేష్, శ్రీకాంత్, శారధ, దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రచార కార్యక్రమాలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్15,ప్రభాతవార్త:** వరిలో ఆయిల్‌ఫామ్‌సాగుపై గ్రామగ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న విస్తీర్ణం బోర్లు, బావుల కింద ఆయిల్‌ఫామ్, ఉద్యాన, మల్బారి, కూరగాయాలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేసి ఏకరానికి లక్ష ఆదాయం పొందాలన్నారు. జిల్లాలో అనువైన నేలలు, వాతావరణం అన్ని రకాల ఉద్యాన పంటలు, ఆయిల్‌ఫామ్, కూరగాయలు, పూలు, మల్బరి వంటివి సాగుచేయడానికి అనుకులంగా ఉందన్నారు. జిల్లాలో ఉద్యాన పరిశోధన స్థానం, ఉద్యాన కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం ఉన్నాయని ఇక్కడ శాస్త్రవేత్తల ద్వారా రైతులకు పంటసాగుపై పలు సాంకేతిక సలహాలు నిత్యం అందుబాటులో ఉంటాయన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగుచేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు.



## సీసీరోడ్ల పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

**మహబూబాబాద్ టౌన్,నవంబర్15,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన రూ.5లక్షల వ్యయంతో నూతన సిసిరోడ్లు నిర్మాణానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాల మేరకే అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులు పూర్తిచేయాలని, కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. వార్డుల సమస్యలు తమ దృష్టికి తీసుకరావాలని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రిబునల్ లోకల్ లీగల్ సెల్ ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్,నవంబర్15,ప్రభాతవార్త:**




మహబూబా బాద్ పట్టణంలోని ఆర్డివో కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ఆర్డివో కృష్ణవేణిలు సీనియర్ సిటిజన్ యొక్క ట్రిబునల్ లోకల్ లీగల్ సెల్ ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజన్స్‌లకు ఏర్పడే సమస్యల పరిష్కారం కోసం ఒక మంచి వేధిక ప్రభుత్వం కల్పించిందన్నారు. అవసరం ఉన్న సీనియర్ సిటిజన్‌లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ సమస్యలు తెలుసుకొని సలహాలు, సూచనలు తీసుకున్నారు.

## ఫ్రూట్స్, వెజిటేబుల్ సలాడ్ తయారీపై అవగాహన

**చిన్నగూడూరు,నవంబర్15,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని రైజింగ్‌సన్ స్కూల్‌లో ఫ్రూట్స్, వెజిటేబుల్స్ సలాడ్ తయారిపై చిన్నగూడూరు మండల కేంద్రంలోని రైజింగ్‌సన్ స్కూల్లో విద్యార్థులకు ఫ్రూట్స్ అండ్ వెజిటెబుల్స్ సలార్ తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండ్లు, కూరగాయాలలో ఉండే పోషక విలువలు, అవి ఆరోగ్యానికి కలిగించే ప్రయోజనాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సలాడ్ తయారీని విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపి ఇంట్లో కూడా అలవాటు చేసుకోవాలని సూచించారు. స్కూల్ డైరెక్టర్ కాలునాయక్, అప్జల్, ప్రిన్సిపల్ అర్చహం సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వినోబాభావే ఆశయాలను స్మరించుకుందాం

**బయ్యారం,నవంబర్15,ప్రభాతవార్త:**



భూదాన్ ఉద్యమం కోసం చేసిన కృషి ఫలితంగా రామన్ మెగాసెసే అవార్డు అందుకున్న మొదటి వ్యక్తి వినోబాభావే అని వారి వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుందామన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే తన జీవితాంతం పేదలు, అణగారిన వర్గాలకు సేవ చేయడానికి విశేష కృషిచేశాడని అన్నారు. గాంధీ అహింస, సమానత్వం యొక్క సిద్ధాంతాలను ఆయన సమర్ధించారన్నారు. ఆయన మరణాంతరం భారతదేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న లభించిందని ఈసందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు.

## పుస్తక ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలి

**గార్ల,నవంబర్15,ప్రభాతవార్త:**



భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపశిల్పి చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ నెల 19న హైద్రాబాద్‌లో నిర్వహించే పుస్తక ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్యనారాయణలు పిలుపునిచ్చారు. శనివారం గార్లలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జి.సక్రు, మాన్య, గణేష్, భద్రయ్య, వీరభద్రం, సక్రు, మల్లేష్, వవీరన్న, భద్రాజీ, మనోహర్, వీరన్న, మంగమ్మ, ఐలమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

**గార్ల,నవంబర్15,ప్రభాతవార్త:** రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని మేలైన యాజమాన్య పద్ధతులు అవలంభించడం ద్వారా అధిక దిగుబడులు సాదించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. శనివారం మండలంలోని బుద్దారం గ్రామంలో వ్యవసాయశాఖ సరఫరా చేసిన డబ్ల్యూజిఎల్44రకం వరిపంటను క్షేత్రస్థాయిలో ఏవో కావటి రామారావు, ఏఈవో రాజ్యలక్ష్మిలతో కలసి సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వం సరఫరా చేసిన క్వాలిటి విత్తనాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. విత్తనం ఎంపిక దిగుబడిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, డీలర్స్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసి వాటి రసీదులను పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలన్నారు. యాజమాన్య పద్ధతులు సలహాలు, సూచనల కొరకు వ్యవసాయ అధికారులను, శాస్త్రవేత్తలను సంప్రదించాలన్నారు.



# పరిమితికి మించి ప్రయాణం !

**ప్రమాదం జరిగితే ప్రాణం !**

**శ్రమ జీవులను గమ్యం చేరుస్తున్న ట్రాలీలు**

( పరకాల ప్రభాత వార్త )

పరకాల ప్రాంతంలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్నారు. దురదృష్ట వశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే అపార ప్రాణ నష్టం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లోని పంట చేలు, పొలాల్లో, తోటల్లో పనిచేయడానికి ఎవరూ లభించక పోవడంతో ఇతర గ్రామాల నుంచి శ్రమజీవులను తరలిస్తున్నారు. తెల్లవారు జామునే లేచి వంట వార్పు చేసుకొని సద్ది కట్టుకొని పంట చేలకు చేరుకుంటున్నారు. తిరిగి కొందరు మధ్యాహ్నం వరకే ఇళ్లకు చేరుకుంటున్నారు. మరికొందరు సాయంత్రం వేళ దాకా పనుల్లో పాల్గొంటున్నారు. ఒక్కొక్క ట్రాలీ ఆటో, ప్రయాణికుల ఆటోల్లో 20 మంది దాకా కిక్కిరిసి కూర్చొని, నిలబడి ప్రయాణించి గమ్యానికి చేరుకుంటున్నారు. అసలే వ్యవసాయ ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతల మయంగా ఉంటాయి. అదే చినుకు పడితే చిత్తడిగా మారుతుంటుంది. ప్రమాదం అంచుల్లో వారు గమ్యానికి చేరుకొని పనులు చేయడం గమనార్హం. ఎంత జాగ్రత్తగా ఉన్నా ఎదురుగా వచ్చే వాహనం అంతే అప్రమత్తంగా వస్తుందని అనుకోవడం కూడా ఊహించని ప్రమాదాలను తెచ్చిపెడుతున్న సందర్భాలు ఉన్నాయి. అసలే తెల్లవారుజాము ప్రయాణం డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నా అనర్థం జరగవచ్చునని పలువురు అంటున్నారు. ఈ విషయంలో అధికారులు ఆజా మయిషీ లేకపోవడం గమనార్హం. అదే శ్రమజీవుల పాలిట శాపంగా పరిణమించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.



**ప్రయాణం ప్రమాదం...**

పరిమితికి మించి ప్రయాణం.. ప్రాణం మీదకు తెస్తోంది. ప్రయాణికులను తరలించే వాహనాలతో పాటు కొన్నిసార్లు గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది మృతి చెందుతున్నారు. ఇందులో ముఖ్యంగా ఆటోలు, టాటా ఏస్, టాటా మ్యాజిక్, గూడ్స్ ఆటోల్లో కూర్చోబెట్టుకొని తీసుకెళ్తున్నారు. డ్రైవర్ కూర్చొని వాహనం నడిపే వీలులేకుండా ముందర సీట్లో ప్రయాణికులను కూర్చోబెట్టుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఒక ఆటోలో నలుగురు ప్రయాణికులు కూర్చోవాలి. కానీ ఆటో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా అత్యాశతో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్నారు.

**గ్రామాల నుంచి కూలీల తరలింపు**

వాహనాల్లో ప్రయాణించే క్రమంలో గ్రామాల నుండి రైతు కూలీలను ఆటోలు, టాటా ఏస్, టాటా మ్యాజిక్, గూడ్స్ ఆటోలలో 15 నుండి 20 మందికి తక్కువ కాకుండా తీసుకొస్తున్నారు. ఒకవేళ పోలీసులు, ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేసే సమయంలో వారిని చూసే వాహనాలు అక్కడే నిలిపివేస్తున్నారే తప్ప.. ప్రయాణికులను మాత్రం తగ్గించడం లేదు. జరగరానిది ఏదైనా జరిగితే కూలీల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది. అధికారులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించినా వాహనదారులు, డ్రైవర్లలో మాత్రం మార్పు రావడం లేదు. ధనార్జనే ధ్యేయంగా కొంత మంది పరిమితికి మించి ప్రయాణికులను తరలించి ప్రాణం మీదకు తీసుకొస్తున్నారు.

**నిబంధనలు గాలికి**

వాహనదారులు నిబంధనలు పాటించక పోవడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రయాణికులను తరలించే డ్రైవర్లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఇందులో అతివేగంగా నడపడంతో పాటు పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం నిబంధనలకు విరుద్ధమే. కొంత మందికి లైసెన్సు లేకుండా కూడా వాహనాలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు తనఖీ చేసే సమయంలో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారే తప్ప నిబంధనల ప్రకారం వాహనాలకు ఉండాల్సిన పత్రాలు ఉంచుకోవడం లేదు. దీంతో డ్రైవర్ కు ముందు సీట్లలో ఇరువైపులా కూర్చోబెట్టుకోవడం ద్వారా వాహనం అదుపు చేయలేక బోల్తా పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

## తొర్రూరు వార్త

## వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సేవలపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

పిఎల్‌వి (పారా లీగల్ వాలంటరీ)ల ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సేవలు గురించి శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రభుత్వ నుంచి పొందాల్సిన కనీస హక్కులు తెలియజేస్తూ వారి కనీస సౌకర్యాలు, బాల కార్మిక నిర్మూలన, బాహ్య ప్రపంచంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల, మహిళల స్వేచ్ఛకు ఎక్కడైనా భంగం కలిగిన ట్లయితే బాధితులు న్యాయ సహాయం కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు వివరాలను తెలియజేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, పోషకులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెడ్మాస్టర్లు ఎంఈఓ కొమరయ్య, మయూరి, ఆలంలతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.



# పార్లమెంటు సమావేశాల్లో కేంద్రం పై ఒత్తిడి పెంచి బిసి రిజర్వేషన్ బిల్లు సాధిస్తాం

**బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్**

**జాజుల శ్రీనివాస్ గౌడ్**

ప్రభాతవార్త సుబేదారి:

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడానికి డిసెంబర్ 1వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించాలని ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు, ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంటు సమావేశాలను స్తంభింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు నేడు కాకతీయ యూనివర్సిటీలోని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న బీసీల ధర్మ పోరాట దీక్షల ముగింపుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నబీసీ దీక్షలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పార్లమెంటులో బీసీ బిల్లు పై చర్చకు పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపాలని, లేదంటే డిసెంబర్ మొదటి వారంలో వేలాదిమందితో పార్లమెంటును దిగ్బంధం చేస్తామని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంగా కష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17న జరిగే క్యాబినెట్




సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పడాని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డిసెంబరు ఒకటవ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపన్నక్షతో వెళ్లాలనీపార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ కేంద్రంపై పోరాడడానికి రాజకీయ కార్యచరణ ప్రకటించాలనీ ఆయన డిమాండ్ చేశారుకామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచడానికి ఢిల్లీ వేదికగా పోరాడాలని రాష్ట్రానికి అయన సూచించారు, కేంద్రంపై పోరాడకుండా స్థానిక ఎన్నికలు వెళ్తే బీసీలకు కాంగ్రెస్ దోషిగా మిగులుతుందన్నారు,బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించకుండా స్థానిక ఎన్నికలు వెళితే బీసీలు రాష్ట్రంలో అగ్గి రాజేస్తారనీ, సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్కల వలె బీసీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దండెత్తరని హెచ్చరించారుఢిల్లీ తో కాంగ్రెస్ పోరాడితే దేశంలోని బీసీల అండ కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయకుండా తప్పించుకుంటున్న బిజెపిని బీసీల దోషిగా చేసే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందన్నారు బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్నప్పటికీ బీసీల డిమాండ్లను ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం చాలా దురదృష్టకరమన్నారు, బిజెపికి బీసీల పై చిత్తశుద్ధి ఉంటే డిసెంబరు లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని ఆయన డిమాండ్ చేశారు బిజెపి గత ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి ప్రతిపక్ష నాయకుడు కూడా బిసిని చేయలేదని బీసీ కులగలను బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నందునే నిన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలు బిజెపికి డిపాజిట్ రాకుండా చేశారని, బీసీ వైఖరితో బిజెపి ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎన్నికలే పునరావృత్తం అవుతాయని ఆయన హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లపై బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి బీసీ జేఏసీ ఇప్పటికే గత సెప్టెంబర్ 18న రాష్ట్ర బంద్ నిర్వహించామని, నవంబర్ 6 పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన దీక్షలు చేపట్టామని, మొన్న 13న తెలంగాణలోని 33 జిల్లాలు 119 నియోజకవర్గాలు అన్ని మండల కేంద్రాల్లో వేలాదిమంది రోడ్ల మీదకు వచ్చి ధర్మదీక్షలో చేశామని, రేపు రన్ ఫర్ సోషలిసిస్ పేరుతో ర్యాలీలు తీస్తామని, డిసెంబర్లో గల్లి నుండి ఢిల్లీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని ఆయన తెలిపారు బీసీ రిజర్వేషన్లు సాధించడం కోసం పల్లె నుండి పట్నం దాకా బీసీలు పోరాడుతారని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదనీ, గల్లీలో తెలంగాణ ఉద్యమ తరహాలో, ఢిల్లీలో రైతు ఉద్యమ తరాలు బీసీ ఉద్యమించి విజయం సాధించాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారుకేయూ బీసీల ధర్మ పోరాట దీక్ష ముగింపు సందర్భంగా బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ జేఏసీ నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, డా. చిర్ర రాజు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, వరంగల్ శ్రీనివాస్, భీమగాని యాదగిరి, మాదం పద్మజ దేవి, తమ్మేలా శోభరాణి, వేముల మహేందర్, ద్యాగాల శ్రీనివాస్, అజయ్ సింగ్,అన్వేష్ , రాజశేఖర్,కాగితపు నాగరాజు,అనిల్, సుమన్ రాజ్, నితిన్,వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం చోరిచేసిన వ్యక్తులు అరెస్టు

*.. కేసముద్రం 14 నవంబర్ ప్రభాతవార్త.*

....వరి ధాన్యాన్ని చోరీచేసి మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకోగా, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కేసముద్రం సీఐ సత్యనారాయణ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండల పరిధిలోని యెహోవా రైస్ మిల్ ఓనర్ బిర్రు సందీప్ తనకు ఏఎంసి గోదాం బయ్యారం నుండి వరి ధాన్యం తీసుకురావడానికి మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కం ఓనర్ అజ్మీర కృష్ణ కుమార్ తో 1) టాటా కంపెనీ గల లారీ నెంబర్ ఎపి 04 డబ్ల్యు 2022, 2) అశోక్ లేలాండ్ కంపెనీ నెంబర్ టీఎస్ 26టీ 5679 ద్వారా బయ్యారం ఏఎంసీ గోదాం నుండి వరి ధాన్యం తరలించడానికి ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో దురుద్దేశం, మోసపూరిత ఆలోచనతో, అక్రమ మార్గంలో సంపాదించాలని అక్టోబర్ 27న, నవంబర్ 3వ తేదీన రెండు ట్రిప్పులలో వరి ధాన్యం తరలిస్తుండగా మార్గమధ్యలో లారీ యజమాని అజ్మీర కృష్ణ కుమార్, అతని డ్రైవర్, మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామానికి చెందిన భూక్య చక్రు ఇద్దరు కలిసి 201 బస్తాల వరి ధాన్యం లోడు నుండి దొంగిలించి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నందు వేరే రైతుల పేర్ల మీద



విక్రయించి రూ. 1,26,000 తమ అవసరానికి వాడుకున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. ఈ విషయమై బిర్రు సందీప్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. శుక్రవారం కేసముద్రం ఎస్సైలు క్రాంతి కిరణ్, నరేష్ తమ పోలీసు సిబ్బందితో కలిసి కేసముద్రం మార్కెట్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా వరి ధాన్యం చోళీ చేసిన కేసుకు సంబంధించిన నిందితులు అజ్మీర కృష్ణ కుమార్, భూక్య చక్రు లను అదుపులోకి తీసుకోగా వారు పంచుల సమక్షంలో నేరాన్ని అంగీకరించారని, దీంతో స్వాధీన పంచానామా నిర్వహించి ఇట్టి నేరంలో ఉపయోగించిన రెండు లారీలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.




## గంగారం లో ఘనంగా బిర్సాముండ జయంతి వేడుకలు

*గంగారం నవంబర్ 15, ప్రభాతవార్త.*

బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం గంగారం మండల కేంద్రంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాలు ఆదివాసీ ప్రజా సంఘాలు సంయుక్తంగా బిర్సా ముండ జయంతిని గంగారం ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఆట రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,సువర్ణపక పాపారావు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు,బూర్క యాదగిరి, పాల్గొని బిర్సా ముండ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గిరిజనుల హక్కుల సాధనకు బిర్సా ముండా చేసిన పోరాటం



నేటి తరానికి దిశానిర్దేశం చేస్తుందని వారు అన్నారుఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులుచుంచ శ్రీనివాస్, ముడిగ రామచందర్, చుంచ మహేందర్,జెజ్జరి వెంకటేశ్వర్లు, ముడిగ సుధాకర్, ముడిగ రమేష్,కల్తీ రమేష్ , తుడుందెబ్బ సంఘ నాయకులుపెనక వెంకన్న, ఈసం శ్యామ్‌రావు, భూర్క శ్రీరాములుతదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ గంగారం మండల అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్

*గంగారం నవంబర్ 15ప్రభాతవార్త.*





గంగారం మండల లో శనివారం, టీఎస్ యుటిఎఫ్ మండల శాఖను, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్ కె యాకుబ్,ఎన్నికల పరిశీలకుడు ఆధ్వర్యంలోమండల అధ్యక్షుడు గా బత్తుల శ్రీనివాస్,ను ప్రధాన కార్యదర్శి :బానోత్ ఈరులాల్ ఉపాధ్యక్షులు సుంచ శ్రీనివాస్ వట్టం అనూష కోశాధికారి బంగారి లలితాదేవి కార్యదర్శులు స్వర్ణపాక సమ్మయ్య, జి.అరుణ బి.సుజాత, టి. సుకన్య ఆడిట్ కమిటీ సభ్యులు వజ్జ చంద్రకళ ,సువర్ణపాక చిన్న జగ్గయ్య లను,ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాకుబ్ తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఏ లను పెండింగ్ బిల్స్ అన్నింటినీ లో నా శాయశక్తులా వచ్చేలా కృషి చేస్తానని నా పై నమ్మకంతో అధ్యక్ష పదవి కి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు మ్నల్క వీరస్వామి, ఈసం నరసింహారావులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు

## బిర్సా ముండా ఆశయ సాధనాలపై పోరాడుదాం

*కొత్తగూడ నవంబర్ 15 ప్రభాత వార్త*

: బిర్సా ముండ ఆశయ సాధనాలపై పోరాడుదాం అని వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా నాయకులు వాసం రమేష్ అన్నారు. ఆదివాసి స్వేచ్ఛ సమరయోధుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వ ఆధర్యంలో ఆదివాసుల అణిచివేతకు గురైన గిరిజన కోసం ఆ మహానీయుడు బిర్సా ముండా ఆదివాసి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి అమరుడయ్యాడు ఆయన సేవలు స్మరించుకొని వనవాసి కళ్యాణ



పరిషత్ మండల కేంద్రంలో ర్యాలీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్తీ ఎల్లయ్య, జిల్లా సహా సంఘటన మంత్రి వట్టం రమేష్ , ప్రచార కార్యదర్శి వజ్జ వీరభద్ర స్వామి, మరియు మహబూబాబాద్ జిల్లా ఏకోపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ యు టి ఎఫ్ నూతన మండల కమిటి ఎన్నిక

*కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త*





: టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటిని జిల్లా పరిశీలకులు షేక్ యాకూబ్ మరియు జిల్లా కార్యదర్శి ఈసం. నర్సింహారావు ఎన్నిక అధికారిగా పాల్గొని మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులు పూనెం .రామచందర్ , ప్రధాన కార్యదర్శి బోడ.మంగీలాల్, ఉపాధ్యక్షులు , ఇర్ప.జయసుధ, వట్టం .సాయిలు, వాసం.కిషిందర్ కోశాధికారి డి. మోహన్ లాల్ కార్యదర్శులు తుర్స .శ్రీరాములు, కల్తి .రాధిక , ఇర్ప.నారాయణ పి.శ్రీకళ, వజ్జ.సుభాష్ , కె.సుకన్య , వజ్జ.శ్రీరాములు , ఆడిట్ కమిటీ , వీరస్వామి, కొమరయ్య , యాకాంతం, శివకృష్ణ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బిర్సాముండా జయంతి వేడుకలు



*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

ప్రముఖ ఆదివాసీ స్వాతంత్ర పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను మండలంలోని వివిధ పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిర్సా ముండా పోరాట పటిమ గురించి విద్యార్థులకు వివరించారు. మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం, ఇంచార్జి ఎమ్మీఓ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలను చైతన్యవంతం చేయడంలో, దేశ స్వాతంత్ర పోరాటాన్ని నిర్వహించడంలో ముందు నిలిచిన బిర్సా ముండా పోరాటాలకే తన జీవితాన్ని త్యాగం చేసి భగవాన్‌గా మారాడన్నారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో, దామరవంచ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం చింత బాలయ్య ఆధ్వర్యంలో, బేతంచర్ల పాఠశాలలో హెచ్‌ఎం ముయ్యబోయిన వెంకన్న ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మట్టెవాడ గ్రామపంచాయతి కార్యాలయంలో కూడా శనివారం బిర్సా ముండా జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లుతో పాటు ఆ గ్రామ ఆదివాసీ నాయకులు, వివిధశాఖల గ్రామస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో కూడా బిర్సా ముండా జయంతి వేడుకలను గూడూరులో నిర్వహించినట్లు మండలశాఖ అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్ తెలిపారు.

## బిర్సా ముండా ఆశయాలను కొనసాగిద్దాం

*నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:భారత ఆదివాసి పోరాట చరిత్రలో గొప్ప పోరాట స్ఫూర్తిని రగిలించిన బీర్సా ముండా ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం హనుమకొండ బస్టాండ్ వద్ద ఆదివాసి పోరాటయోధుడు బిర్సా ముండ 150 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసి ప్రజానీకం, వారు ఆధారపడ్డ భూమిని వనరులను కాపాడుకోవడం కోసం ఆంగ్లేయులకు, ఇతర దోపిడీదారులకు వ్యతిరేకంగా ఆదివాసీలను కూడా గట్టిన బీర్స ముండా సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. 25 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ వలస దోపిడీదారులను గడగడలాడించిన బీర్సా ముండా తన పోరాటం తర్వాత ఆదివాసి భూములను ఇతరులకు బదిలీ చేయకూడదని చట్టం రావడం జరిగిందన్నారు. భారతదేశవ్యాప్తంగా సహజ వనరులను, ఖనిజాలను, అటవీ ఉత్పత్తులను కాపాడుతున్న ఆదివాసులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ఒకవైపు ఆదివాసీలను గర్ వాపసి పేరుతో బిజెపిలో చేర్చుకొని మరోవైపు వారు తరతరాలుగా కాపాడుతున్న సంపదను అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తోందని ఆరోపించారు. వారి దోపిడీకి ఇబ్బందులు కలగకుండా ఆపరేషన్ కగార్ అందులో భాగమేనని అన్నారు.నక్సలిజాన్ని ఆదివాసీలను నిర్మూలించడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు. బిర్సా ముండా, కొమరం భీమ్, అల్లూరి తదితర



నిర్వహించిన ఆదివాసి పోరాటాల స్ఫూర్తితో భారతదేశ సర్వసంపదలను కాపాడటానికి వర్గ పోరాటాలలో ప్రజలు ముఖ్యంగా యువతరం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్ ,డివిజన్ నాయకులు మైదం పాణి, సాబిరీకాని మోహన్,పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు లతో పాటుగా వెంకన్న ,ప్రసాదు, మహేందర్ ,శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులతో కుమ్మక్కయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖానాపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**

మండల వ్యవసాయ శాఖ అధికారులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై ఫర్టిలైజర్ షాపులలో కూర్చొని పంట నష్టం సర్వేల పేర్లు రాయిస్తున్నారని ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడే తీరు దొంగతనం చేసి దొంగ దొంగ అని అన్నట్లుగా ఉందని వీరు ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో పంట నష్టం కానివాళ్లకు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ నాయకులు అనడం హాస్యాస్పందంగా ఉందని అన్నారు. కొంత మంది మాట్లాడే లీడర్లు లక్షల కొద్ది పంట నష్టాన్ని పరిహారాన్ని తీసుకోలేదా అని ప్రశ్నించారు. మీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పంట నష్టపరిహారాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది



సుదర్శన్‌రెడ్డి రైతులపై ఉన్న మక్కువతోనే అధికారంలో ఉన్నా లేకపోయినా రైతు సంతోషం కోసం పాటుపడే వ్యక్తి అని అన్నారు. గత సంవత్సరం రాళ్లవాన పడి రైతులు తీవ్రంగా నష్టపోయారని అప్పుడు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను నర్సంపేట గడ్డకు తీసుకొచ్చి కోర్టులల్లో నష్టపరిహారాన్ని ఇప్పించిన వ్యక్తి పెద్ది సుదర్శన్‌రెడ్డి అని అన్నారు. ఇప్పటి ఎమ్మెల్యే కనీసం ఏ ఒక్క రైతును కూడా పరామర్శించిన దాఖలాలు లేవని కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి వాటాలు పంచుకుంటున్నారని పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులకు అన్యాయం జరుగుతుందని సర్వే గడువు పెంచాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడంతోనే ఈ నాలుగు రోజుల సమయాన్ని పెంచారని అయినా కూడా మండల వ్యవసాయ శాఖాధికారులు ఎక్కడా కూడా సర్వే చేసినా దాఖలాలు లేవని అన్నారు. పాఖాల ఆయకట్టు క్రింద దాదాపుగా 10వేల ఎకరాల్లో పంట నష్టం జరిగితే 1890 ఎకరాల్లోనే పంట నష్టం జరిగిందని నివేదికలు పంపడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లే సర్వేలో రాసుకొని పార్టీ మారితేనే పంట నష్టసర్వేలు పేర్లు రాపిస్తామని రైతులను బెదిరిస్తున్నారని అన్నారు. అసలే యూరియా లేక దిగుబడులు అంతంత మాత్రాన ఉంటే తుఫాను ప్రభావంతో ఉన్నది కాస్త నేలపాలైందని అన్నారు. వ్యవసాయ శాఖాధికారులు సర్వే చేసిన లిస్టును గ్రామ పంచాయతీలో అంటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్, పద్మ వెంకన్న, సుమన్, మాజీ ఎంపిటిసి బోడ పూలు, సొసైటి డైరెక్టర్లు ఆబోతు అశోక్, మేకల కుమార్, నాయకులు వల్లెపు శ్రీను, ముద్దంగుల రవి, సదర్‌లాల్, బాలు, నాగార్జునరెడ్డి, యువరాజ్, మౌలానాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నియామకం పట్ల హర్షం

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**



పల్లె దావాఖానలో వైద్యులను నియమించుటకు జిల్లా వైద్యశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ గత సోమవారం రోజున కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్లులో వరంగల్ జిల్లాలోని ఉన్న వివిధ మండలాలలో ఖాళీగా ఉన్న పల్లె పట్టణ బస్తీ దావకానలో ఖాళీగా ఉన్న వైద్యులను నియమించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వగా, అట్టి సమస్యపై స్పందించి ఖాళీగా ఉన్న పల్లె , పట్టణ బస్తీ దావఖానాలలో వైద్యులను నియమించాలని సంబంధిత జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేసినందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి విద్యార్థి సంఘాల నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సమస్యపై స్పందించిన జిల్లా వైద్యశాఖ అధికారికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుంతల రోడ్లను పున:నిర్మించాలి

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**




నర్సంపేట పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మాదన్నపేట రోడ్డు నుండి అనేక గ్రామీణ, రహదారులు పాడైపోయి, గుంతలు ఏర్పడి, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కంకర తేలి, గుంతలు ఏర్పడ్డాయన్నారు. గుంతలతో ఉన్న రోడ్లపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్లు బురదమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరై పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అమృత్ పథకం కింద 32 కోట్లు నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి వచ్చిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు కేటాయించి క్లీన్ సిటీగా ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే 52 కోట్ల అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. వారం పది రోజుల్లో ఈ రోడ్డును తాత్కాలిక మరమ్మత్తు చేయని యెడల బిజెపి ఆధ్వర్యంలో మా సొంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతు చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కు సవాల్ విసిరారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ,ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పట్టణ రూరల్ ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

**దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కొలిపాక రజిత రాజు దంపతుల కుమార్తె శ్రావణి శ్రీకాంత్ వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నాయకులు రొట్టె రమేష్, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభగవాన్ బిర్సాముండా జయంతి ఉత్సవాలు

**నల్లబెల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**





మండలంలోని మూడుచెక్కలపల్లి ప్రభుత్వ టీడబ్ల్యూఏహెచ్ఎస్‌లో శ్రీభగవాన్ బీర్సాముండా 150వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బిర్సాముండా ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. వివిధ సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి బహుమతులను అందించారు. అలాగే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీడీవో సౌజన్య, ఎంఆర్వో ఎం.కృష్ణ, ఎంపిడీవో శుభనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**ఖానాపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండలం లోని మంగళవారి పేట గ్రామానికి చెందిన కొచ్చర్ల లక్ష్మి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు కొచ్చర్ల రమేష్, గోలి స్వామిలను బిఆర్ఎస్ గ్రామ నాయకులు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్ పరామర్శించి గ్రామకమిటీతో కలిసి రూ.10200 ఆర్థిక సహాయాన్ని అందించారు. బిఆర్ఎస్ మండల నాయకుడు లక్ష్మణ్‌నాయక్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. బిఆర్ఎస్ నాయకులు నాజీ తండ మాజీ సర్పంచ్ బాదావత్ బాలకిషన్, వేపచెట్టు తండా మాజీ సర్పంచ్ భూక్య వెంకన్న, పద్మనాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ భూష బోయిన రాజు, గొంది నాగేశ్వరరావు, దబ్బట ఉపేందర్, పీర్ నాయక్, రామ్మూర్తి, మక్కా వెంకన్న, తొట్ల వెంకన్న, జలగం బాబు, బొల్లు మురళి, బొల్లు దూడయ్య, గొంది నరసయ్య, మూడు వీరన్న, తాళ్ల పెల్లి కమలాకర్, మేకలశ్రీను, రేఖల రాజు, చేన్నబోయిన వీరన్న, నీరటివెంకన్న, మేకల కేశవులు, బానోతు పంతులు, మచ్చ ముత్తయ్య, గొంది అనిల్, చింత రమణయ్య, నీరటిరాములు పాల్గొన్నారు.

# కంటమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**నెక్కొండ, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంట మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిమండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్ ,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను గుంటుపల్లి ప్రభాకర్ రావు, చల్ల పాపిరెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ ఆఫ్జల్ గౌడ సంఘ నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

**దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని బందంపల్లి గ్రామంలో శనివారం పాఠశాలను శనివారం క్లాస్‌రూమ్ భోదనలను పరిశీలించారు. ఉపాధ్యాయుల టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ బోధన ఉపకరణాలను ప్రదర్శించాలని వాటిని ఉపయోగించే టట్లు చూడాలన్నారు. లైబ్రెరి పుస్తకాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాలను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

